# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

మంగళవారం 04, ఫిబ్రవరి 2025 16 పేజీలు




## భారీగా నక్సల్స్ డంప్ స్వాధీనం

-నలుగురు మావోయిస్టు కొరియర్‌లు అరెస్టు
-అసలు నిందితులను పట్టుకునేందుకు పోలీసుల వ్యూహాలు

16వ పేజీలో...





# పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి

**రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శి అశోక్ కుమార్**
**స్థానిక ఎన్నికల సన్నద్ధతపై అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల కమీషన్ కార్యదర్శి**

ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 03, ప్రభాతవార్త : రాబోయే స్థానిక సంస్థల, గ్రామ పంచాయతీల ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శి ఎం. అశోక్ కుమార్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శి, స్థానిక ఎన్నికల సన్నద్ధతపై అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, ఖమ్మం కలెక్టరేట్ నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, సంబంధిత అధికారులతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీలలో 2వ సప్లిమెంట్ ఓటర్ జాబితా మ్యాపింగ్, మండలాలకు ఎంపిటిసిల కేటాయింపు, ఎంపిటిసి, జెడ్పిటిసి ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఎన్నికల నిర్వహణకు అవసరమైన మ్యాన్ పవర్, బ్యాలెట్ బాక్సుల సన్నద్ధత, సిబ్బందికి అవసరమైన శిక్షణ, రిటర్నింగ్ అధికారుల నియామకం, బ్యాలెట్ పేపర్ల ముద్రణ తదితర అంశాలపై కార్యదర్శి, అదనపు కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమీషన్ కార్యదర్శి మాట్లాడుతూ, రాష్ట్రంలో గ్రామ పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో ఎంపీటీసీ పరిధి చెక్ చేసుకోవాలని, ఎంపిడీఓలు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. మండల స్థాయిలో అందుబాటులో ఉన్న సిబ్బంది ఎన్నికల సమయంలో ఏ బాధ్యతలను నిర్వర్తించాలో స్పష్టమైన ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అవసరమైన బ్యాలెట్ పత్రాలు, బాక్సులు స్ట్రాంగ్ రూమ్ లలో అందుబాటులో

2వ పేజీలో...




# నిరుపేదలకు.. నారాయణరాజు ఎస్టేట్

**పాతికేళ్ల తర్వాత ఇళ్ళస్థలాలకు గ్రీన్‌సిగ్నల్**
**గూడు లేని వారికోసం ఎంఎల్ఏ కసరత్తు**
**లబ్ధిదారుల బాధ్యత జూపల్లి చేతికి**
**సమగ్ర సర్వే కోసం నలుగురు అధికారులు**
**శరవేగంగా కదులుతున్న యంత్రాంగం**
**ఇది ప్రభాతవార్త విజయం**
**పక్షపాతం లేకుండా కేటాయింపులన్న తహశీల్దార్**

అశ్వారావుపేట-ప్రభాతవార్త

గాదెరాజు నారాయణరాజు నుంచి పూర్వం స్వాధీనపరచుకున్న ప్రభుత్వ భూమిలో నిరుపేదలకు ఇళ్ళస్థలాలిచ్చి, వారికి అక్కడ ప్రత్యేక కాలనీని నిర్మించేందుకు ఓ మహా యజ్ఞం మొదలయింది. సీనియర్ రాజకీయ నాయకులు జూపల్లి రమేష్ అబ్యర్ధన మేరకు, ఎంఎల్ఏ జారె ఆదినారాయణ దీనిపై కసరత్తు మొదలెట్టి, రాష్ట్ర రెవెన్యూ మంత్రి ముంగిట తొలిఅడుగు వేసినట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. ప్రస్తుతం అశ్వారావుపేట మున్సిపల్ పరిధిలో వందలకుటుంబాలు నిలువ నీడ లేక దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్న క్రమంలో, వీళ్ళందరికీ ఎంతోకొంత న్యాయం చేయాలంటూ రమేష్, ఈ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీంతో ఎంఎల్ఏ సానుకూలంగా స్పందించారు. పేదవాళ్ళకి న్యాయం చేయడంకన్నా మనకు మరో పుణ్యం ఏముంటుందని ఆయన వ్యాఖ్యానిస్తూ, తక్షణం దీనికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తికావాలని ఆదేశించారు. ఒకటిరెండు రోజుల్లో సిసిఎల్ఏ నుంచి కూడా స్థానిక రెవెన్యూ యంత్రాంగానికి లిఖితపూర్వక ఆదేశాలు అందనున్నట్లు తెలిసింది. ఐతే ఇందులో

2వ పేజీలో...





2వ పేజీలో...

# అడవులు లేనిది అభివృద్ధి లేదు

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**ప్రకృతిని వెంటబెట్టుకొని, ప్రకృతితోనే నడవాలి**
**అటవీ కార్యాలయ భవన శతాబ్ది వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

ఖమ్మం, ఫిబ్రవరి 3, ప్రభాత వార్త :

అడవులు లేనిది అభివృద్ధి లేదని, అభివృద్ధి చెందమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం అటవీశాఖ కార్యాలయ భవన శతాబ్ది ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డా. సి. సువర్ణ, సిసిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ డా. భీమా నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ అధికారులకు నివాళులర్పించారు. అటవీశాఖ లో పనిచేసి పదవీ విరమణ పొందిన, శాఖలో పనిచేస్తున్న అధికారులు తమ అనుభవాలను తెలిపారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ పై డాక్యుమెంటరీ ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రకృతిని ప్రక్కన పెట్టుకొని, ప్రకృతి వెంట నడిస్తేనే అన్ని విధాలా

## పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉంచుకోవాలని తెలిపారు. ఎన్నికలు వస్తే చేయాల్సి న పనులను మండల పంచాయతీ అధికారి, ఎంపిడిఓ కలిసి లిస్ట్ ఔట్ చేసుకో వాలని, ప్రతి పనికి ఒక అధి కారికి బాధ్యతలు అప్పగించాలని, అవసరమైన సిబ్బ ంది, మెటీరియల్ వివరాలు అందించాలని సూచించారు. ఎంపిటిసి, జెడ్పిటిసి, గ్రామ పంచాయతీ ఎన్నికలకు అవసరమైన రిటర్నింగ్ అధికారులను గుర్తించి వారికి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులుగా నియమించబడిన వారికి చేపట్టాల్సిన విధులను వివరి స్తూ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని, వారిని పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయాలని అదనపు కలెక్టర్ లను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచు కొని స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ ప్రణాళికలు చేసుకోవాలని, ఎన్నికల సమయంలో బ్యాలెట్ బాక్స్ ల తరలింపుకు అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకో వాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల వ్యయ పరిశీలనకు అవసరమైన బృందాలు ఏర్పాటు చేసుకొని సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బంది సిద్ధం చేసుకోవాలని, ఎంపిటిసి, జెడ్పిటిసి ఓటర్ జాబితా తయారు చేయాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో 2వ దశ సప్లిమెంట్ ఓటర్ జాబితా తయారు చేసి పోలింగ్ కేంద్రాల ఓటర్లను మ్యాప్ చేయాలని, దివ్యాంగ ఓటర్లకు కల్పించాల్సిన వసతులపై ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ కార్యదర్శి అందించిన సూచనలను నోట్ చేసుకున్నా మని, క్షేత్ర స్థాయిలో రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల ను తప్పకుండా పాటిస్తూ రాబోయే ఎన్నికలను ప్రశాం తంగా నిర్వహిం చేందుకు పకడ్బందీ చర్యలు చేపడతా మని తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిపిఓ ఆశాలత, డిప్యూటీ సిఇఓ కె. నాగపద్మజ, డి.ఎల్.పి.ఓ. రాంబాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సిండికేట్‌తోనే మిర్చి రైతులు మోసపోతున్నారు

**జెండా పాటను అడ్డుకున్న సిపిఐ రైతు సంఘం నాయకులు**

**గిట్టుబాటు ధరలు కనిపించకపోతే లావాదేవీలను అడ్డుకుంటాం**

**రైతు నేతలతో తన ఛాంబర్ లో చర్చలు జరిపిన ఏఎంసీ ఛైర్మన్**

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

మిర్చి వ్యాపారుల సిండికేట్ వల్లే మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని సిపిఐ జాతీయ ఎస్ఎంసి సభ్యులు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు భాగం హేమంతరావు ఆరోపించారు. సోమవారం ఉదయాన్నే వ్యవసాయ మార్కెట్ కు చేరుకొని రైతుకు గిట్టుబాటు ధర లేకుండా కేవలం క్వింటా మిర్చి 13 వేలకే పలికే విధంగా జండా పాట కు సిద్ధం కాగా ఆ జండా పాటను రైతు నాయకులు సిపిఐ కార్యకర్తలు అడ్డుకున్నారని హేమంతరావు తెలిపారు. తాము అడ్డుకున్న తరువాత అదే మిర్చి క్వింటాకు 14200గా ధర నిర్ణయించారని పేర్కొన్నారు. మార్కెట్లో ఎర్రజెండాలు చేతబట్టి బయట ఇచ్చిన సిపిఐ నాయకులు రైతులకు వ్యాపారులు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. మిర్చి నువ్వు కొనుగోలు చేసే బడా వ్యాపారులు ఎంత సిండికేట్ అయి ధరను కంట్రోల్లో ఉంచేలా తక్కువ ధరలకు కొనుగోలు చేసేలా చేస్తున్నారని దీనిపై మార్కెట్ కమిటీ చర్యలు తీసుకోవాలని మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.

**రైతు నేతలతో మాట్లాడిన ఎంఎంసి ఛైర్మన్..**

... ఇదిలా ఉంటే రైతు నాయకులు సిపిఐ నేతలతో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎలగెర్ల హనుమంతరావు వైస్ ఛైర్మన్ తల్లాడ రమేష్ మాట్లాడారు. తమ ఛాంబర్ లో కూర్చోబెట్టుకొని రైతుల సమస్యలను ఆయా నాయకుల ద్వారా తెలుసుకున్నారు. వారి సూచనలు తీసుకొని రైతులకు గిట్టుబాటు ధర లభించే విధంగా ఎటువంటి సిండికేటు వంటి వాటికి ఆస్కారం లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మొహమ్మద్ మౌలానా, రైతు సంఘం జిల్లా నాయకులు దొండపాటి రమేష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా నాయకులు ఎర్ర బాబు, ఎస్ కే జానీ మియా, రైతు సంఘం నాయకులు కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోటు కళావతి, గుడికంటి వెంకటరెడ్డి, తాటి వెంకటేశ్వర్లు, రావి శివరామకృష్ణ, పగడాల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

## నిరు పేదలకు నారాయణరాజు ఎస్టేట్

**(మొదటి పేజీ తరువాయి..)**

ఒక ఐదెకరాలు ఆర్మీవారికి పట్టాఇవ్వగా, మరో ఐదెకరాలో వ్యవసాయ మార్కెటింగ్ గోదాం నిర్మించారు. పోతే ఇంకా ఇందులో గరిష్ఠంగా 15ఎకరాలు ఖాళీ భూమి ఉండాలి. కాకపోతే గత బిఆర్ఎస్ హయాంలో 10ఎకరాలను బృహత్‌పల్లెప్రకృతి వనానికి కేటాయించినప్పటికీ, అది వృధా కార్యక్రమం కావడంతో దాన్ని రద్దుచేసి మరీ పేదల కలల్ని నిజం చేసేందుకు అన్ని ఏర్పాట్లూ చకచకా సాగుతున్నాయి.

**ఇది ప్రభాతవార్త విజయం**

ఈ ఇరవై ఎకరాల భూమిని స్థానిక ప్రముఖులు గాదెరాజు నారాయణ రాజు నుంచి రెవెన్యూ వారు స్వాధీనపరచుకోడానికి "నాటి ప్రభాతవార్త కథనాలే" మూలం. దీని చరిత్రని కాస్త సింహావలోకనం చేసుకోవాలి. నారాయణరాజు అనే రాజకీయ ప్రముఖులు 2000 సంవత్సరానికి ముం దు ఇక్కడ చాలా బలవంతులు. ఆయన మాటకు ఎదురు ఉండేది కాదు. ఆసలామాటకొస్తే తన ముందుకి వెళ్ళడానికే భయపడేవాళ్ళు. అలాంటి రోజుల్లో ప్రభాతవార్త ఆయనకు వ్యతిరేక కథనాన్ని ధైర్యసాహసాలతో ప్రచురించింది. 20ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమ మార్గాల్లో ఆయన తన సొంతం చేసుకుని అనుభవిస్తున్నారనేది ఈ కథన సారాంశం. ఈ వార్తని ఆనాటి జిల్లా కలెక్టర్ ఎ.గిరిధర్ సుమోటోగా తీసుకుని అప్పటి జెసి ని విచారణాధికారిగా నియమించడం నిజంగా అప్పట్లో సంచలనమైంది. వార్త దినపత్రికకు ఆనాడు అందిన ప్రశంసలు అంతా ఇంతాకాదు.

**జాయింట్ కలెక్టర్ జరిపిన విచారణాంశాలు**


"గాదెరాజు దురాక్రమణ" శీర్షికతో ప్రభాతవార్త 07.12.2000 తేదీన వార్తను ప్రచురించింది. దీన్ని సుమోటోగా తీసుకున్న కలెక్టర్ గిరిధర్.,జెసిని విచారణాధికారిగా నియమించగా, 10.12.2000 తేదీన ఈ విచారణ మొదలైంది. ఇందులో తేలిన అంశాలు స్థూలంగా ఇలా ఉన్నాయి. గాదెరాజు నారాయణరాజు పేరుతో సర్వే నెంబర్ 1228లో 1982లో మొదటిసారిగా భూమిలేని నిరుపేద కోటాల్లో 5 ఎకరాల ఎసైన్‌మెంట్ పట్టా జారీ అయింది. ఆ తర్వాత కొన్నాళ్ళకు ఇదే నారాయణరాజు సన్నిహితులైన ఆంధ్రాప్రాంతానికి చెందిన స్థానికేతరులు 1). దాట్ల రవికుమార్‌వర్మ 2). పెన్మత్స బలరామరాజు 3). గాదెరాజు రామచంద్రరాజు లతో పాటు నాల్గవవారిగా గాదెరాజు నారాయణరాజు తలో ఐదెకరాల చొప్పున మొత్తం 20 ఎకరాలను ఒకే కంచెకింద(అండర్‌వన్‌ఫెన్సింగ్) పొంది., ఈ మొత్తాన్నీ గాదెరాజే అనుభవిస్తున్నారు. ఇది ఎప్పటికైనా ఎసైన్డ్‌ల్యాండేననే ఆలోచనతో.,దీన్నెలాగైనా రెగ్యులర్ చేసుకోవాలని ప్రణాళిక వేశారు. అమ్ముకునే వెసులుబాటున్నట్టి బోనకల్ ప్రాంతానికి చెందిన స్వాతంత్ర్యసమరయోధులు చెలిది వీరాస్వామి, చిర్రా వెంకయ్యలను దిగుమతి చేసుకున్నారు. వీళ్ళచేతుల్లో ఉన్న మొత్తం 20 ఎకరాల ఎసైన్డ్‌ల్యాండ్‌ని వాళ్ళిద్దరికీ చెరో 10 ఎకరాల చొప్పున (ఫ్రీడంఫైటర్స్‌కి 10 ఎకరాలు ఇవ్వొచ్చు) బదలాయించి, రెండు పట్టాలుగా మార్చారు. ఎప్పుడైతే సమరయోధుల పేరిట మారిందో వారు అమ్ముకోవచ్చనీ.,వీళ్ళు కొనవచ్చనీ నాటకాలాడి, (ఎసైన్డ్‌హోల్డర్లే మళ్ళీ ) ప్రొసీడింగ్ ఇచ్చిన రోజే సత్తుపల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్ళి తమపేర్లతో రిజిస్ట్రేషన్లు చేయించేసుకున్నారు. నిజానికి ఒకభూమి ఫ్రీడంఫైటర్ పేరిట పట్టాఅయిన మరుక్షణం దాన్ని అమ్ముకునే హక్కు అతనికి రాదు. కనిష్ఠంగా ఓ ఏడేళ్ళ పాటు వారు పహణీలో కొనసాగాలి. కానీ ఇవేమీలేకుండా రాజుల పేరుతో ఉన్న ఎసైన్డ్‌పట్టాలు సమరయోధులకు మారడం, గంటల వ్యవధిలోనే అమ్మ కాలు సాగిపోవడం, పైగా అదే వ్యక్తులు కొనుగోలు చేయడం ఇదంతా ఒక కుట్రగా సాగిపోయింది. ఇదే విషయాన్ని జెసి తనవిచారణలో గుర్తించారు. స్థానికేతర శ్రీమంతులకు అశ్వారావుపేటలో భూమిలేని నిరుపేదల కోటాలో ప్రభుత్వ భూములు ధారాదత్తం చేయడం, పైగా వీళ్ళపేరుతోఉన్న ఎసైన్ పట్టాలు రద్దుచేయకుండానే తిరిగి అదే భూమిని వేరొకరికి బదలాయించడం, తిరిగి ఇదే వ్యక్తులు రాజమార్గంలో వాటిని రిజిస్ట్రేషన్ చేయించుకోవడం వంటి అంశాలు మూలంగా అక్రమాలు ఇట్టే దొరికిపోయాయి. ఈనేపధ్యాన్ని అధికారులు పబ్లుందిగా రికార్డుచేసి, 31.12.2000 తేదీన నారాయణరాజు స్వాధీనంలోని మొత్తాన్నీ స్వాధీనపరచుకున్నారు. అప్పటి తహశీల్దార్ విజికె మూర్తి, ఆర్ఐ సత్యనారాయణ, విఆర్ఓ బలుమూరి మురళీరావులు ఇందులో పాల్గొన్నారు. ఇది జరిగి దాదాపు పాతికేళ్ళు. 2004-2009 మధ్యన నాటి ఎంఎల్ఏ జలగం వెంకటరావు కూడా ఇందులో పేదలకు ఇళ్ళ స్థలాలివ్వడానికి ఏర్పాట్లు చేసినా పనిముందుకు సాగలేదు. తర్వాతి కాలంలో ఈవెకెట్ ల్యాండ్‌లో పలు కేటాయింపులు జరిగినా, అవన్నీపోనూ ఇంకా గరిష్ఠంగా పదెకరాలకు పైగా మిగిలి ఉండాలి. అందుకే ఇప్పుడు సర్వే మొదలవుతున్నది. ఎంత భూమి ఉన్నదో బయటకు తీసి ఎంతమంది పేదలకు ఇవ్వచ్చో ఒక నిర్ధారణకు వస్తారు. లబ్దిదారుల ఎంపిక బాధ్యతను జూపల్లి రమేష్ పర్యవేక్షిస్తుండగా, అర్హులైన వారందరికీ నిష్పక్షపాతంగా స్థలాలిచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని తహశీల్దార్ వనం కృష్ణప్రసాద్ ప్రభాతవార్త కు వివరించారు. ఎలాంటి విఘ్నాలు లేకుండా ముందుకు నడిస్తే ఎంఎల్ఏ కృషికి సార్థకత దక్కుతుంది.

## భూ బదలాయింపునకు మార్గాలను అన్వేషిస్తున్నాం

**అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**

**అదనపు కలెక్టర్‌ను కలిసిన హౌసింగ్ సొసైటీ నాయకులు**

**ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి, ఖమ్మం:**



మంత్రి పొంగులేటి శ్రీనివా సరెడ్డి సూచన మేరకు ఖమ్మం జిల్లాలోని మూడు ప్రధాన జర్నలిస్టు సంఘాలు, స్తంభాద్రి హౌసింగ్ సొసైటీ ప్రతినిధుల బృందం అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసింది. ఖమ్మం నియోజకవర్గ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు మీద సుదీర్ఘంగా చర్చించింది. ప్రభుత్వ జీవోలు, సొసైటీ ఏర్పాటు, సుప్రీంకోర్టు తీర్పు వంటి అంశాలను ఈ సమావేశంలో జర్నలిస్టు బృందం ప్రతినిధులు అడిషనల్ కలెక్టర్ కు సవివరంగా తెలియజేశారు. రాష్ట్రవ్యాప్త జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలనే ప్రభుత్వ సంకల్పాన్ని అభినందిస్తూనే, త్వరితగతిన , మొదటి ప్రాధాన్యతతో ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని యూనియన్లు , సొసైటీ ప్రతినిధుల బృందం అడిషనల్ కలెక్టర్ ను కోరింది. రాష్ట్ర వ్యాప్త పాలసీ తో పాటు, ఖమ్మంలోని స్తం భాద్రి జర్నలిస్ట్ సొసైటీ అంశంలో కూడా న్యాయ నిపుణులతో సంప్రదించి ఒక నిర్ణ యం తీసుకుంటామని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మూడు యూనియన్లు, హౌసింగ్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. స్తంభాద్రి జర్నలిస్ట్ సొసైటీ భూ కేటాయిం పులకు, సుప్రీంకోర్టు తీర్పులకు సంబంధం లేదన్న జర్నలిస్టు ప్రతినిధుల బృందం వాదనను కూడా పరిగణలోకి తీసుకొని పరిశీలిస్తామని అడిషనల్ కలెక్టర్ తెలిపారు. స్తంభాద్రి సొసైటీకి భూమి బదలాయింపు జరిపే దశలో ప్రక్రియ నిలిచి ఉన్నదని , వెంటనే జిల్లా అధికారులు, ప్రభుత్వ పెద్దలతో చర్చించి సత్వరం పరిష్కరిస్తామని తెలిపారు. న్యాయ నిపుణుల సలహా, ప్రభుత్వ అనుమతితో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశాన్ని త్వరితగతన పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో టియుడబ్ల్యూజే (ఐ జే యు ) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు పల్లా కొండలరావు, టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా కార్యదర్శి చిర్రా రవికుమార్, స్తంభాద్రి సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, కోశాధికారి వెన్నబోయిన సాంబశివరావు, ఫెడరేషన్ నాయకులు రాము పాల్గొన్నారు.

## అడవులు లేనిది.. అభివృద్ధి లేదు

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రయోజనమన్నారు. అటవీశాఖ కార్యాలయం, కలెక్టర్ క్యాంపు కార్యాలయం, పోలీస్ కమిషనర్ క్యాంపు కార్యాలయాల నిర్మాణం వంద సంవత్సరాలకు పైగా జరిగి, ఇప్పటికీ ఉపయోగం ఉన్నాయి. ఇన్ని సంవత్సరాలుగా ఎంతో మంది పెద్దలు అద్భుతంగా పనిచేశారు కాబట్టి, మాకు అప్పుడు ఇక్కడ పనిచేసే అదృష్టం కల్పించిన భావిస్తామన్నారు. కనిపించేది కలెక్టర్, సిపి, డిఎఫ్ఓ అయినా, వారి వెనుక పనిచేసేది వందలాది మంది ఉంటారన్నారు. ప్రతి ఎకరం అటవీ భూమిని కాపాడడానికి అటవీశాఖ అహర్నిశలు కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు. అడవులు అడవులు అవసరమా అనే భావన ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఉందని, అడవులు లేనిది అభివృద్ధి లేదని అన్నారు. కృత్రిమ భవనాలు, వస్తువులు కట్టుకొని కొంతకాలం సంతోషంగా వుండగలమేమో కానీ, వచ్చే తరాలకు అన్యాయంచేసిన వారమవు తామన్నారు. ప్రతి పండగ లో ప్రకృతి ఉంటేనే అభివృద్ధి అనే నమ్మకం పెట్టుకున్నాం, అదే ఆలోచనతోనే ముందుకు వెళుతున్నామన్నారు. అడవుల కున్న విలువ, అడవుల అవసరం గురించి విస్తృత ప్రచారం కల్పించి ప్రజల్లో అవగాహన, చైతన్యం తేవాలన్నారు. ప్రకృతిని తోడుపెట్టుకుంటే ఆర్థికంగా బలపడవచ్చు, ఆరోగ్యంగా బలపడవచ్చు, వచ్చే తరాలకు ఒక మంచి ఆస్తిని ఇవ్వవచ్చన్నారు. వైల్డ్ లైఫ్, ఎకో టూరిజానికి అటవీశాఖ చేస్తున్న కృషికి సంపూర్ణంగా సహకరిస్తామని కలెక్టర్ అన్నారు. విద్య, వైద్యం, అడవులు అందరికి ఉపయోగంగా వుంటాయని, అందరికి అభివృద్ధి ఇస్తుందని, కాని దాని విలువ కొందరికి తెలుస్తుందని అన్నారు. అందరికోసం కొందరి శ్రమ పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్, సత్తుపల్లి డివిజన్ తల్లాడ పరిధిలోని కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్ పులిగుండల ప్రాజెక్ట్ ను ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పరిశీలించారు. సుమారు 5 కిలోమీటర్లు అడవిమార్గం గుండా కాలినడకన గుట్ట పైకి ఎక్కి పులిగుండాలను కలెక్టర్ సందర్శించారు. ఎకో టూరిజం ప్రణాళికలో భాగంగా కలెక్టర్ కమాండర్ జీపులో ప్రయాణించి పచ్చని సోయగంతో ఉన్న అటవీని సంరక్షిస్తూ ఇక్కడ ఆహ్లాదకరమైన పరిస్థితులు ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ కోసం మొత్తం ఏరియాని పరిశీలించారు. పాలపిట్ట ఓరియల్ టవర్ ఎక్కి బైనాక్యులర్ ద్వారా చుట్టుపక్కల ఏరియల్ వ్యూ కలెక్టర్ చూశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎక్కువగా మనకు ప్రకృతి పరంగా అందమైన గుట్టలు, చెరువు, గుట్టల నుండి జాలువారే నీళ్ళ తో అడవిని పర్యాటక రంగంగా అభివృద్ధి చేసుకోవాలని, దీనివల్ల ఆర్యోగమనే సంపద వస్తుందని అన్నారు. రానున్న తరాలకు పర్యాటక ప్రాంతంగా తీసుకొని వచ్చి ప్రకృతిని కాపాడుతూ, అభివృద్ధి చేస్తామని తెలిపారు. పులిగుండల ప్రాజెక్టు లో ఆహ్లాదం పంచే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేసి సందర్శకులను ఆకర్షించేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు.పర్యాటకుల కోసం చెరువులో బోటింగ్, వసతి కాటేజ్ లు, భోజనం, త్రాగునీరు వసతులను కల్పిస్తున్నామని అన్నారు. చెరువులో సంచరించే పక్షులు, పులిగుండల చరిత్ర చెప్పే విధంగా వినూత్న కార్యక్రమాల నిర్వహణకు గైడ్ లు కూడా అందుబాటులో ఉంటారని అన్నారు. పిల్లలకు సైక్లింగ్, ఓపెన్ జిమ్, అడ్వెంచర్ యాక్టివిటీస్ వంటివి అభివృద్ధి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, అటవీ అభివృద్ధి అధికారిణి మంజుల, అటవీ రేంజ్ అధికారి జి. నాగేశ్వరరావు, అటవీశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లక్కినేని సురేందర్ అరెస్ట్

**14 రోజులు రిమాండ్ తరలింపు**

**టేకులపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:**

టేకులపల్లి మండలానికి చెందిన బేతంపూడి పిఏసిఎస్ ఛైర్మన్, బిఆర్ఎస్ నాయకులు లక్కినేని సురేందర్ రావు ను అరెస్టు చేసి సోమవారం 14 రోజులు రిమాండ్ కు తరలించినట్లు టేకులపల్లి ఎస్సై పి సురేష్ తెలిపారు.

రైతులకు ఓ కంపెనీ ద్వారా మధ్యవర్తిగా ఉండి మొక్కజొన్న విత్తనాల ఇచ్చిన కేసులో భాగంగా రైతులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఫిబ్రవరి 17 వరకు రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# పోలీస్ గేమ్స్‌అండ్ స్పోర్ట్స్ మీట్‌లో జిల్లా పోలీసుల ప్రతిభ

**- అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

*కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:*

3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ 2025లో పతకాలు సాధించిన జిల్లా పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పి రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు. కరీంనగర్‌లో జరిగిన 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్2025 జనవరి 28 నుండి ఫిబ్రవరి 1వ తేదీ వరకు జరిగిన ఈ క్రీడల్లో జిల్లాకి చెందిన క్రీడాకారులు 05 బంగారు పతకాలు, 01 రజత, 08కాంస్యం పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులు జిల్లా ఎస్పీ రోహిత్ రాజుని జిల్లా ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా, జోనల్ స్థాయిలో ఉత్తిమ



ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించినందుకు ముందుగా క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.ఇదే స్ఫూర్తిని కనబరుస్తూ రాబోయే రోజుల్లో జాతీయస్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం బతకాలి గెలుచుకున్న క్రీడాకారులకు ప్రోత్సాహక నగదును కూడా జిల్లా ఎస్పీ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, అడ్మిన్ ఆర్ఐ లాల్‌బాబు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, హోంగార్డ్స్ ఇంచార్జ్ ఆర్ఐ నరసింహారావు, ఎంటిఓ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరిన ఐదేళ్ల రైతుల కల

## రేజర్ల రైతుల్లో ఆనందోత్సవాలు డాక్టర్ మట్టను సన్మానించినరైతులు

*సత్తుపల్లి ఫిబ్రవరి 3 ప్రభాతవా ర్త*



సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ గని విస్తరణలో గత ఐదేళ్ల క్రితం భూములు కోల్పోయిన సన్నా చిన్నకారు రైతుల కు రావలసిన నష్టపరిహారం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద ల కృషితో ఎట్టకేలకు నష్టపరిహారం రావడంతో రైతుల కళ నెరవేరింది. ఐదేళ్ల నుంచి ఈ నష్టపరిహారం కోసం ఎదురుచూస్తున్న రైతులకు గత రెండు రోజుల క్రితం నష్టపరిహారం డబ్బులు రావడంతో భూనిర్వాసిత రైతుల కళ్ళల్లో ఆనందం రైతుల కళ్ళల్లో ఆనందం వెళ్ళు విరిసింది. సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామానికి చెందిన దాదాపు 25 మందిసన్న, చిన్న, కారు రైతులకు చెందిన ఒక్కొక్క రీ భూమి రెండు, మూడు కుంటల చొప్పున గత ఐదేళ్ల క్రితం జె.వి.ఆర్.ఓ.సి 2 విస్తరణలో దాదాపు నాలుగు ఎకరాల ఆరు కుంటలు భూమిని కోల్పోవాల్సి వచ్చింది. వీరంతా సన్న చిన్న కారు కూలీ రైతులు నాటినుండి తాత ముత్తాత లు సంపాదించిన ఈ భూమిని సాగు చేసుకుంటూ వస్తున్నారు. నాడు నష్టపరిహారం ఇస్తానని చెప్పి మా భూములు తీసుకున్నారు తప్ప డబ్బులు ఇవ్వలేదని తద్వారా తాము సింగరేణి రెవిన్యూ కార్యాలయాలు చుట్టూ తిప్పించుకున్నారే తప్ప నష్టపరిహారం ఇచ్చిన దాఖలాలు లేవు అని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నాటి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దృష్టికి తీసుకెళ్లిన నాడు పెద్ద పెద్ద రైతులకు నష్టపరిహారం ఇచ్చారు తప్ప మాలాంటి సన్నా చిన్న రైతులను పట్టించుకోలేదని మేము పడే బాధలు సైతం స్థానిక కాంగ్రెస్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ నాటినుండి మా భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించడానికి ఆర్డీవో కార్యాలయం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకుఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ల దృష్టికి తీసుకెళ్లి ఎట్టకేలకు భూములు కోల్పోయిన పాతికమంది రైతులకు ఒక్కొక్కరికి రూ రెండు లక్షల రూపాయలు చొప్పున మరికొందరికి ఎనిమిది లక్షల రూపాయలు చొప్పున మొత్తం కోటి రూపాయలు వరకు ప్రభుత్వం నుండి మంజూరు చేయించారు. ఇట్టిచెక్కులను కల్లూరు ఆర్టీవో ఎల్ రాజేంద్ర గౌడ్ ఓసి లో భూములు భూములు కోల్పోయి సన్న చిన్న కారు రైతులకు అందించారు. గత ఐదేళ్ల నుండి ఓసి లో భూములు కోల్పోయి నానా రకాల ఇబ్బందులు పడుతున్న సన్న చిన్న కారు రైతులు కి ఎట్టకేలకు స్థానిక కాంగ్రెస్ నాయకుడు భీమిరెడ్డి సుబ్బారెడ్డి కృషి పట్టుదలతో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ల సహాయ సహకారాలతో భూనిర్వాసిత రైతులకు ఐదేళ్ల తర్వాత నష్టపరిహారం రావడంతో బాధిత రైతుల్లో కళ్ళల్లో ఆనంద భాష్పాలు ఎల్లు విరిశాయి. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానందు విజయకుమార్ లనుఓసీ లో భూములు కోల్పోయన రైతులు ఆనందోత్స వంతో సన్మానం చేసి వారికి అభినందనలు తెలియజేశార. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి మాజీ సర్పంచ్ జక్కుల ప్రభాకర్ రావు పార్టీ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు చల్లగుండ్ల నరసింహారావు ఉడత నేను అప్పారావు నిర్వాసిత రైతులు తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ

*కామేపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పొన్నెకల్లు మాజీ ఎంపీటీసీ సభ్యులు గింజల లక్ష్మారెడ్డి, అనుమంచినేని అనసూయమ్మ దశదినకర్మలో మండల కాంగ్రెస్ కమిటీ సోమవారం పాల్గొని చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా శ్రద్దాంజలి ఘటించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరచి, మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్ల వేణు, మండల నాయకులు దేవుళ్ళ రామకృష్ణ, ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాలోతు ప్రేమ్‌కుమార్, తోటకూరి భద్రయ్య, బొడ్డు



లక్ష్మీనారాయణ, వల్లభనేని అప్పారావు, వంగూరి శ్రీను, బత్తుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌ను కలిసిన టెస్టా కార్యవర్గ సభ్యులు



*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:*

వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌ను టెస్టా నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టెస్టా క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టెస్టా అధ్యక్షుడు ఆంగోత్ తారాసింగ్ మాట్లాడుతూ... ఫిబ్రవరి 15న బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని కోరడం జరిగింది. అంతేకాకుండా వైరా నియోజకవర్గంలో గవర్నమెంట్ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ ఫర్ ఉమెన్(ఠీగి) కొత్త ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ను మంజూరు చేయాలని కోరారు. వైరా మరియు చుట్టుపక్కల ప్రాంతాలలోని యువతకు సాంకేతిక విద్య అందుబాటులోకి తెచ్చే లక్ష్యంతో కొత్త గవర్నమెంట్ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ ఫర్ ఉమెన్(ఎస్టీ) అవసరాన్ని కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారికి వివరించారు. పెరుగుతున్న నైపుణ్యాలను కలిగిన వృత్తి నిపుణుల డిమాండ్ మరియు సాంకేతిక విద్యతో ప్రాంతీయ అభివృద్ధిని పెంపొందించే అవసరాన్ని వారు ప్రస్తావించారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ గారు అసోసియేషన్ యొక్క చొరవను అభినందించారు మరియు పూర్తి సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. యువత సాధికారతలో మరియు ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో సాంకేతిక విద్య ప్రాధాన్యతను గుర్తించారు. వైరా లో గవర్నమెంట్ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ ఫర్ ఉమెన్ (ఎస్టీ) స్థాపన నైపుణ్య అభివృద్ధి, ఉద్యోగావకాశాల పెంపు, మరియు ప్రాంతీయ సామాజికఆర్థిక అభివృద్ధికి ప్రధాన పాత్ర పోషిస్తుందని ఆశిస్తున్నారని అన్నారు.

## రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాల డిప్యూటీ వార్డెన్‌పై పోక్సో కేసు

*కారేపల్లి : ప్రభాతవార్త*

కారేపల్లి మండలం రేలకాయలపల్లి బాలుర ఆశ్రమ పాఠశాల డిప్యూటీ వార్డెన్ భూక్య వెంకటేశ్వర్లు పై సోమవారం పోక్సో కేసు నమ్మోదెంది. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాల డిప్యూటీ వార్డెన్ బీ.వెంకటేశ్వర్లు ఇటివల ఆశ్రమ పాఠశాలలో ఉంటూ బాలురపై లైంగికంగా (హోమియో సెక్స్) వేధింపులకు పాల్పడున్నారని బాధిత విద్యార్థుల పిర్యాదుపై ఏటీడబ్యూవో జహీరుద్దీన్ విచారణ చేసి డిప్యూటీ వార్డెన్ వెంకటేశ్వర్లును సస్పెండ్ చేశారు. సస్పెండ్ నోటీస్ ఇచ్చిన హెచ్ఎం శ్రీనివాసరావు పై శుక్రవారం దాడి సైతం పాల్పడి, తన గదిలోకి వెళ్ళి పారాసిటమాల్ ట్యాబ్‌లేట్లు మింగి ఆత్మహత్యయత్నం చేశాడు. ప్రస్తుతం వెంకటేశ్వర్లు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. తన కుమారుడుపై డిప్యూటీ వార్డెన్ వెంకటేశ్వర్లు లైంగికంగా వేధించాడని ఓ విద్యార్థి తండ్రి కారేపల్లి పోలీసులకు పిర్యాదు చేయటంతో డిప్యూటీ వార్డెన్ వెంకటేశ్వర్లుపై పోక్సో యాక్ట్ కేసు నమోదు చేసినట్లు సమాచారం

## ఫోటో గ్రాఫర్ రంజాన్ దశదినకర్మకు ఆర్థిక సాయం అందజేత

*కామేపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన ఫోటో గ్రాపర్ రంజాన్ దశదినకర్మ కార్యక్రమానికి మండల ఫోటో అండ్ వీడియో గ్రాపర్ల అసోసియేషన్ రూ.12వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.బాధిత కుటుంబ సభ్యులకు రంజాన్ దశదినకర్మ కొరకు వారు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.అనంతరం రంజాన్ మృతి తీరని లోటని, సేవలు మరువలేనివని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఫోటో, వీడియో గ్రాపర్ల అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




ఆజాం జాహి మిల్లు వస్త్ర పరిశ్రమ

# భూములపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**-మావోయిస్టు నేత వెంకటేష్**

*చర్ల, ప్రభాతవార్త :*

ఆజామ్ జాహి మిల్లు వస్త్ర పరిశ్రమకు చెందిన భూములపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) జయశంకర్ -మహబూబాబాద్ - వరంగల్ (2)-పెద్దపల్లి (జేఎండబ్ల్యూపి) డివిజన్ కార్యదర్శి వెంకటేష్ పేరిట సోమవారం పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొని ఉంది. వరంగల్ నగరంలో ఏడు దశాబ్దా క్రితం స్థాపించిన ఈ పరిశ్రమపై ఆధారపడి వేలాది మంది కార్మికులు జీవించారని, ప్రస్తుత స్థలంలో కార్మికుల భవనాన్ని నిర్మించి ఇవ్వాలని పేర్కొన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అజాం జహి భూముల కబ్జాదారులను శిక్షించకుండా వారి దోపిడి ప్రయోజనాలకు కొమ్ముకాస్తుందని విమర్శించారు. మిల్లు భూములను ప్రైవేటు వ్యక్తులకు అమ్మడానికి ప్రయత్నిస్తుందని, కార్మికులు తమ భూమి కోసం చట్టం పరిధిలో న్యాయ పోరాటం చేస్తున్నా కార్మికులకు మొండి చెయ్యి ఊపి దోపిడి వర్గాలకు అనుకూలంగా వ్యవహరిస్తుందని, పోలీసు స్టేషన్‌ను ఆశ్రయించినా న్యాయం జరగడం లేదని, ఫలితంగా 226 ఎకరాల భూమి దురాక్రమణకు గురైందని పేర్కొన్నారు. అజాం జహి వస్త్ర పరిశ్రమకు చెందిన భూములపై ప్రభుతాం తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం తలపెట్టిన భూముల అమ్మకాన్ని వెంటనే నిలిపి వేయాలని ఆ లేఖ ద్వారా డిమాండ్ చేశారు.




ప్రభుత్వం న్యాయోచిత చర్యలు చేపట్టి భూములను కార్మికులకు అప్పగించాలని, భవనాన్ని కూల్చివేతలో, భూ కబ్జాలో ప్రత్యేక్ష, పరోక్ష భాగస్వామ్యం ఉన్న భూ దురాక్రమణదారులపై చట్టపర చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భూములపై పూర్తి హక్కు కార్మికులకు లేదా వారి కుటుంబాలకే దక్కే వరకు వీరోచిత పోరాటాలు చేపట్టండి .. ప్రజలు, పత్రికా మిత్రులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు తదితరులు కార్మికుల పోరాటాలకు సంపూర్ణ మద్దతు తెలపాలని ఆ ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు.

## పోలీసులకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు

*చర్ల, ప్రభాతవార్త :*

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం కాంకేర్ జిల్లా నారాయణపూర్ సరిహద్దు ప్రాంతం మావోయిస్టు నార్త్ బస్తర్ డివిజన్ కమిటీ ఉన్నారనే పక్కా సమాచారం మేరకు అబూజ్‌మడ్ దట్టమైన అటవీప్రాంతం లో డీఆర్జీ, బీఎస్ఎఫ్ బలగాలు సంయుక్త ఆపరేషన్ లో భాగంగా కుబింగ్ చేపట్టాగా ఎదురుపడ్డ మావోయిస్టులకు, భద్రత బలగాలకు మధ్యభీకరమైన కాల్పులు జరిగాయి. దీంతో దట్టమైన అటవీప్రాంతం దద్దరిల్లింది. ఆదివారం ప్రారంభమైన ఆపరేషన్ కొంత సమయానికి కాల్పులు ఆగిపోయాయి. ఇప్పటివరకు ఘటన స్థలం లో ఇప్పటివరకు యూనిఫారం తో ఉన్న ఒక మావోయిస్టుల మృతదేహం, ఒక ఎస్ఎల్ఆర్ రైఫిల్, రోజువారి వంటసామాగ్రి పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. చనిపోయిన నక్సలైట్ క్యాడర్, ఎవరనేది ఆరా తీస్తున్నారు. ఎన్‌కౌంటర్‌లో ఇంకా చాలా మంది నక్సలైట్లు మరణించడం లేదా గాయపడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఆ ప్రాంతంలో ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మావోయిస్టులకు కంచుకోటగా ఉన్న ఆ ప్రాంతం లో చాలకాలం తరువాత జరుగుతున్న ఎన్‌కౌంటర్ అని పలువురు పేర్కొంటున్నారు.

## నిషేధిత గంజాయి పట్టివేత

**-ఇరువురు వ్యక్తులు అరెస్టు**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని ఆదివారం రాత్రి గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదైంది. ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ... పట్టణంలోని గోదావరి బ్రిడ్జి వద్ద వాహనతనిఖీలు నిర్వహిస్తుండగా ద్విచక్రవాహనం (పల్సర్)పై ఇరువురు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోతుండగా గమనించి వెంటనే వెంబడి రామాలయం వద్ద పట్టుకుని అదుపులోకి తీసుకున్నామని, వారిని పరిశీలిస్తే నిషేధిత గంజాయి లభ్యమైందని అన్నారు. పట్టుబడిన వ్యక్తులు రఘునాథపాలెంకు చెందిన నెమల అజయ్, వైరా దగ్గరలోని సిరిపురంకు చెందిన కొత్తపల్లి కిరణ్‌గా గుర్తించడం జరిగిందని, పట్టుబడిన గంజాయి 5 కేజీలు ఉందని తెలియజేశారు. గంజాయి విలువ రూ. 1.25లక్షలు ఉంటుందని అంచనా వేశారు. కాగ్గా,గంజాయితో పట్టుబడిన ఇరువురిని సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

## దుమ్ముగూడెం తహసిల్దార్ చొరవతో గుంతలు పూడ్చివేత

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం క్రాస్ రోడ్డు నుంచి లక్ష్మీనగరం వరకు ఉన్న ఆర్ అండ్ బీ రహదారిపై గుంతలు ఏర్పడి తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటు న్నాయి. దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ చొరవతో ఆ గుంతలను మట్టితో పూడ్చించారు. తాత్కాలికంగా మరమ్మత్తులు చేపట్టారు. తహసిల్దార్ తీసుకున్న చొరవ పట్ల పలువురు వాహనదారులు అభినందనలు తెలిపారు.

## హెల్మెట్‌తో ప్రయాణం పదిలం

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*

2025 జాతీయ భద్రత మాసోత్సవాల లో భాగంగా భద్రాచలంలో రవాణా శాఖ భద్రాచలం యూనిట్లో భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య సడక్ సురక్ష అభియాన్ జాగ్రత్త పై ప్రజలకు, యువతకు రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. రోడ్డు మీద ప్రయాణిస్తున్న పాదచారులకు, వాహనదారులకు తగు సూచనలు సలహాలు అందించారు. రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాలను పాటించాలని తోటి వారికి ఇబ్బంది కలిగిం చకుండా ప్రయాణం చేయాలని, టు వీలర్ బైక్ మీద ప్రయాణించేవారు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, 18సంవత్సరాలు దాటని (మైనర్లు) పిల్లలకు వాహనాలు తల్లిదండ్రులు ఇవ్వరాదని అలా ఇచ్చి ప్రోత్స హించిన వారు శిక్షార్హులవుతారని మనమే కాకుండా మన తోటి ప్రయాణికులను కూడా గమనిస్తూ ప్రయాణం చేయడం మన బాధ్యతనీ తెలియజేశారు.

## నేడు ఆంజనేయ స్వామి వారి విగ్రహావిష్కరణ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం గ్రామంలోని హెడ్‌లాక్స్ సమీపంలో 18 అడుగుల శ్రీఅభయాంజనేయస్వామి వారి విగ్రహావిష్కరణ కార్యక్రమం మంగళవారం జరగనుంది. భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు చేతులమీదుగా విగ్రహావిష్కరణ నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. దుమ్ముగూడెం గ్రామానికి చెందిన బైరెడ్డి అప్పలస్వామి జ్ఞాపకార్థం వారి మనువడు ప్రస్తుతం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న దేవిశ్రీ జ్యుయలరీ యజమాని బైరెడ్డి గౌతమ్‌సింహ్ కుటుంబసభ్యులు ఇచ్చిన ఆర్థిక సహకారంతో శ్రీఅభయాంజనేయ స్వామి వారి విగ్రహాన్ని నిర్మించారు. మంగళవారం ఉదయం 10.15 నిమిషాలకు విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఆంజనేయస్వామి వారి అనుగ్రహాన్ని పొందాలని నిర్వాహకులు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు పాల్గొని విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఐ టి డి ఏ లో సబ్సిడీ పథకాలను సకాలంలో ఆదివాసులకు అందించాలి

**-ఏఎస్పి డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లు దొర**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

ఐటిడిఏలో సబ్సిడీ పథకాలను సకాలంలో ఆదివాసులకు అందించాలని ఏఎస్పి డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లు దొర కోరారు. సోమవారం భద్రాచలం ఐటీడీఏ దర్బారు నందు ఆదివాసిల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఐటిడిఏ పీవో బీ. రాహుల్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా మల్లుదొర మాట్లాడుతూ .. ఐటీడీఏ ద్వారా ఆదివాసులకు అందాల్సి న మౌలిక పథకాలు అందిపుచ్చుకోవడంలో ఆదివాసులు ఇంకా వెనుక బాటు తనానికే గురవుతున్నారని ఐటీడీఏ ద్వారా లబ్ధి పొందాల్సి న పథకాలు ఫలాలు లబ్ధి పొందడంలో విఫలమవుతున్నారని వాపోయారు. అసలైన ఆదివాసులకు దక్కాల్సిన ఐటిడిఎ ఫలాలు నకిలీ ఎస్టీల పాలవుతున్నాయని కొందరు అధికారులు పూర్తిగా ఆదివాసులకు ఐ టి డి ఏ పథకాలు అందించడంలో నిర్లక్ష్యం జరుగుతుందని కనుక తమరి హయంలో ఆయన ఉద్యోగ విషయంలో గాని విద్య విషయంలోగా మౌలిక పథకాల విషయంలో గాని నిజమైన ఆదివాసులకు పథకాలు అందేలా కృషి చేయాలని కోరినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి కొరస రామచంద్రయ్య, కార్యదర్శి కోరం మురళి, నరేష్, రామ్మూర్తి, సర్వీస్ రావు, తదితరులు పాల్గొన్నారు.



## పిడియస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సభలను జయప్రదం చేయండి

**-అరుణోదయ కళాకారుల డబ్బుల ప్రదర్శనలు**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*




ఫిబ్రవరి 4,5 తేదీలలో భద్రాచలం పట్టణంలో జరిగే పి డి యస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని భద్రాచలం పట్టణంలోని బస్టాండ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ఆ యూనియన్ ఆధ్వర్యంలో కళ ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ లు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకునేందుకు ప్రతిపక్షంలో ఉండి విద్యార్థుల తరఫున గొంతు విప్పిన రేవంత్ రెడ్డి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగ బలోపేతానికి ఏమాత్రం కృషి చేయడం లేదని అన్నారు. రాష్ట్రంలోని మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థులు గుర్తించాలని అన్నారు. రాష్ట్రంలో ఉన్న విశ్వవిద్యాలయాలలో, విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టు భర్తీ చేయడం వదిలేశారని, విశ్వవిద్యాలయాలలో కనీసం సౌకర్యాలు లేకుండా నిర్లక్ష్యం వహిస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని గాలికి వదిలేశారన్నారు. రాష్ట్రంలో దేశంలో అందరికి సమానమైన, నాణ్యమైన ఉచిత విద్య సాధించడానికి పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం ఉద్యోగ, ఉపాధి అవకాశాల సాధనకై పి డి యస్ యూ రాజీ లేని పోరాటాల నిర్వహిస్తున్నదన్నారు. ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం ఈనెల 4,5 తేదీలలో భద్రాచలంలో జరిగే పి డి యస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ, ప్రణాళిక రూపొందించుకొని విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలుకం వెంకటేష్, స్వయం రాము, నూప వాసం, బుచ్చిరాజు, మడకం వీరస్వామి, మిరప జయమ్మ, అపక లాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం ప్రభుత్వం బడ్జెట్ కార్పొరేట్ బడా బాబులకు మాత్రమే

*సారపాక, ప్రభాతవార్త :*

ప్రజల సొమ్ముని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ బడా బాబులకు దోచి పెడుతుందని సీపీయం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు ఆరోపించారు. సోమవారం బూర్గంపాడు మండల కేంద్రంలో బడ్జెట్ పై నిరసన బడ్జెట్ కాగితాలని తగలబెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఈ బడ్జెట్ నిరుపేదలకి కాదని, అంబానీ ఆదానికి లక్షల కోట్లలో ప్రజల సొమ్ముని దోచిపెడతారని, తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్‌లో జీరో చేయటం చాలా దారుణమని వాపోయారు. 8 మంది బిజెపి ఎంపీలు తెలంగాణలో ఉండి కేంద్రంలో ఇద్దరు మంత్రులుగా ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా తీసుకురాని దౌర్భాగ్యం ఇంతకంటే ఇంకేమన్నా ఉందా అని ప్రశ్నించారు. బిజెపి ఎంపీలు కేంద్ర మంత్రులపై ప్రజలు తిరుగుబాటు చేసే రోజులు కూడా రాబోతున్నాయని జోష్యం చెప్పారు. మండల కమిటీ సభ్యులు భయ్యా రాము, పాండవుల రామనాథం ,ఎస్కె అబిదా, మరియమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

*కొత్తగూడెం, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:*

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.





1. దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామానికి చెందిన ఇస్లావత్ బదిలీ తన భర్త మూడు సంవత్సరాల క్రితం చనిపోయినాడని, అతని వృద్ధాప్య పెన్షన్ రద్దు చేయబడినదని వయోభారం వల్ల నాకు పక్షవాతం వచ్చినదని , కావున నాకు వృద్ధాప్య పింఛను మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తులు పరిశీలించి తగు చర్యలు నిమిత్తం డి ఆర్ డి ఓ కి ఎండార్స్ చేశారు.

2. పాల్వంచ మండలం పిల్లవాగు గ్రామానికి చెందిన ఆదివాసి గిరిజన చిన్న సన్నకారు రైతులకు ఉన్నటువంటి భూమిలో వర్షం నీటి మీద ఆధారపడి పంటలు పండిస్తున్నామని, వర్షాలు లేకపోవడం వల్ల మా పొలంలో వేసిన పంటలు మొత్తం ఎండిపోవడం జరిగిందని మా యొక్క స్థితిగతులను పరిశీలించి మా పొలాల్లో వ్యవసాయ బోర్లు మరియు విద్యుత్ సౌకర్యం కల్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఐటీడీఏ పీవో కి ఎండార్స్ చేశారు.

3. కొత్తగూడెం మండలం రామవరం 10వ వార్డు మరియు 6వ వార్డు మధ్యలో ఉన్న వాగు ( కుంట) లో వ్యర్థాల వలన గ్రామ ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతూ అందులో నివసిస్తున్న విషపురుగులు, పాములు, దోమల వలన వచ్చే రోగాలతో అనేక రకములుగా ఇబ్బందులు పడుతున్నామని, ఆ కుంటను శుభ్రం చేసి గ్రామ ప్రజలకు దాని వలన వచ్చే రోగాల బారి నుండి కాపాడగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ కు ఎండార్స్ చేశారు.

4. కొత్తగూడెం మండలం 36వ వార్డుకు చెందిన అజ్మీర సురేష్ తనకు ఎటువంటి ఉపాధి లేక రోజు కూలి పనులకు వెళ్తున్నానని ఏదైనా ఎస్టీకి సంబంధించిన స్కీం కింద స్వయం ఉపాధికి ముద్రలోన్ ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం గిరిజన సంక్షేమ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు.

5. కొత్తగూడెం మండలం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని సఫాయి బస్తీలోని తమ ఇండ్లపై నుండి విద్యుత్ శాఖ వారు 11 కేవీ హెచ్‌టీ లైన్ వేసి ఉన్నారని దీనివల్ల మాకు ఏ సమయంలోనైనా ప్రమాదం సంభవిస్తుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని, మా ఇండ్లపై ఉన్నటువంటి 11 కేవీ లైను వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం విద్యుత్ శాఖ అధికారులకు ఎండార్స్ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## మోడీ తెచ్చిన నల్లచట్టాలు రద్దు చేయాలి

*జూలూరుపాడు, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:*



మోడీ ప్రభుత్వం తెచ్చిన రైతు, కార్మిక వ్యతిరేక నల్లచట్టాలు రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 5 వ తేదీన జాతీయ సంఘాల ఐక్య కార్యాచరణ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేయాలని సోమవారం జులూరుపాడులో సమావేశం నిర్వహించారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు గుండె పిన్ని వెంకటేశ్వర్లు, అఖిల భారత రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బానోత్ ధర్మ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల అధ్యక్షులు రెడ్డెబోయిన గోవింద్‌లు మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేస్తుందని ,కార్మిక చట్టాలను తుంగలో తొక్కి 44 చట్టాలను నాలుగు చట్టాలుగా నాలుగు లేబర్ కోడలుగా క్రోడీకరించి అమలు చేస్తుందని, రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ రైతుల నోటిలో మట్టి పడుతుందని ఈ విధానాలను నిరసిస్తూ జాతీయ కమిటీ ఈనెల 5వ తేదీన జూలూరుపాడు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేయనున్నామని దీనికి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసి జిల్లా సహాయ కార్యదర్శి రాయల సుధాకర్, గడిదేశి కనక రత్నం, ఏఐటీయూసీ మండల కార్యదర్శి చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం క్లబ్ లో జరుగుతున్న అవకతవకలపై ఫిర్యాదు

*కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూర్తిగా అమాయక గిరిజనులు నివసిస్తున్నటువంటి ఏజెన్సీ ప్రాంతం అని, జిల్లా హెడ్ క్వార్టర్‌లో ఉన్నటువంటి కొత్తగూడెం క్లబ్ సింగరేణి, ప్రభుత్వ ప్రోత్సాహంతో స్థానిక ప్రజల ప్రయోజనాల కోసం స్పోర్ట్స్ క్లబ్, క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ తర్వాత కొత్తగూడెం క్లబ్‌ను కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు బైలాలో పొందపరచినటువంటి నియమ నిబంధనలు గాలికి వదిలేసి ఏకపక్ష నిర్ణయాలతో వ్యక్తిగత సొంత ప్రయోజనాల కోసం కొత్తగూడెం క్లబ్ ని ఫంక్షన్ హాల్, ఇతరత్రా మార్పులు చేశారని గిరిజన సంఘం నాయకులు ఆరోపించారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ఫిర్యాదు



చేశారు. కొత్త వారికి ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సభ్యత్వం ఇవ్వకుండా పేదలకు సామాన్యులకు అందని విధంగా సుమారు లక్ష నుంచి 2 లక్షల వరకు కిరాయిలు పెంచి సింగరేణి, ప్రభుత్వం యొక్క ఉద్దేశాలను నీరు కారుస్తున్నారన్నారు. కొత్త వారికి మెంబర్షిప్ ఇవ్వకుండా జాప్యం చేస్తూ మెజార్టీ ఎస్సీ, ఎస్టీ, బీసీల విషయంలో నిర్లక్ష్యంగా వివరిస్తున్నా బైలాలో ఉన్నటువంటి నియమ నిబంధనలను ఉల్లంఘించిన సదురు వ్యక్తులపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మూడు బాలాజీ నాయక్, సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మాలోతు శివ నాయక్, సేవాలాల్ బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు లావుడియా ప్రసాద్ నాయక్, జాతీయ గోర్ బంజారా సమితి జిల్లా అధ్యక్షుడు బానోతు దుర్గాప్రసాద్, ఏజెన్సీ పరిరక్షణ కమిటీ జిల్లా ఇన్చార్జ్ బట్టు అరుణ్ నాయక్, ఏజెన్సీ పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు అశోక్ బాబు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి జరుపుల లచ్చు నాయక్, జిల్లా నాయకులు బాలు నాయక్, భూక్య దేవ్ సింగ్ నాయక్, ధారావత్ రామ్నాథ్ నాయక్, రాంబాబు నాయక్, శ్రీనివాస్ నాయక్, ప్రతాప్ నాయక్,గిరిజన సంఘ నాయకులు పాల్గొన్నారు

## కలెక్టర్ ప్రోత్సాహంతో జోనల్‌మీట్‌లో రాణించిన టెన్నిస్ క్రీడాకారులు

### - వెట్రన్ బ్యాడ్మింటన్ క్రీడ పోటీలకు కలెక్టర్ కు ఆహ్వానం

*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జోనల్ మెట్ టెన్నిస్ క్రీడలో రాణించి ప్రథమ ,ద్వితీయ స్థానంలను కైవసం చేసుకున్న చిన్నారులను అభినందించారు. జనవరి 24,25 తేదీలో ఖమ్మం శ్రీచైతన్య గ్లోబల్ విస్టా స్కూల్ ఆధ్వర్యంలో జోనల్‌మీట్ క్రీడలను నిర్వహించడం జరిగినది. దీనిలో భాగంగా అండర్ 14 , టెన్నిస్ క్రీడా విభాగంలో నారాయణ స్కూల్ ఆరవ తరగతి విద్యార్థిని ప్రవస్తి ప్రథమ బహుమతి, నవభారత్ పబ్లిక్ స్కూల్ ఏడవ తరగతి విద్యార్థిని బొమ్మ భానుశ్రీ ద్వితీయ బహుమతి అందుకున్నారు. అదేవిధంగా ఆల్ ఇండియా టెన్నిస్ టోర్నమెంట్ 55 వయస్సు పైబడిన నా విభాగములో ద్వితీయ బహుమతి అందుకున్న ఒలంపిక్ టెన్నిస్ అసోసియేషన్ చీఫ్ కోచ్ అన్నం వెంకటేశ్వర్లను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... నేటి నుండి కోచ్‌కు మరింత బాధ్యతలు పెరిగాయని, క్రీడలకు ఎటువంటి సామాగ్రి అవసరం ఉన్న నా నుండి అసోసియేషన్ వారు పొందవచ్చు అన్నారు. ప్రత్యేకంగా తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. ఫిబ్రవరి 6, 7, 8 ,9 రాష్ట్రస్థాయి వెట్రన్ బ్యాట్మెంటన్ పోటీలు కొత్తగూడెం హనుమాన్ బస్తి ఇండోర్ స్టేడియంలో 35 నుండి 85 సంవత్సరాల వయస్సు పైబడిన వారికి పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్‌ను ఆహ్వానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ జిల్లా అసోసియేషన్ సెక్రటరీ ఆర్. రాజేంద్రప్రసాద్, టెన్నిస్ కోచ్ డేనియల్ రాంబాబు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ అయిన కార్మికులకు వచ్చే బెనిఫిట్స్‌ను త్వరగా ఇచ్చే విధంగా చూడాలి

### - ఏరియా జీఎంను కలిసిన ఎండీ రజాక్

*రుద్రంపూర్, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థలో రిటైర్మెంట్ అయిన కార్మికులకు రిటైర్మెంట్ అనంతరం వచ్చే బెనిఫిట్స్‌ను త్వరగా ఇచ్చే విధంగా చూడాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సాలెంరాజుకు ఐ ఎన్ టి యు సి కొత్తగూడం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మెమోరండం ఇవ్వడం జరిగింది.సింగరేణి సంస్థలో రిటైర్మెంట్ అయినా ఉద్యోగులకు, రిటైర్మెంట్ అనంతరం అందాల్సిన బెనిఫిట్స్ ఇవ్వడంలో చాలా జాప్యం జరుగుతున్నది, దీనివల్ల వారు ఆఫీసుల చుట్టూ తిరిగి



ఇబ్బందులకు గురవుతున్నారు, సమయానికి మెడికల్ కార్డు లేక అనారోగ్యంతో ఉన్నప్పుడు వారు ఇబ్బంది పడుతున్నారు, కావున వారికి త్వరితగతిన బెనిఫిట్స్, మెడికల్ కార్డు త్వరగా ఇప్పించే విధంగా చూడాలని కోరారు. రిటైర్మెంట్ కార్మికులకు పెరిగిన రివైజ్డ్ పెన్షన్ తోపాటు, ఏరియర్స్ కూడా వెంటనే కట్టి ఇవ్వాలని కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి యూనియన్ ద్వారా డిమాండ్ చేస్తున్నామని, ఈ సమస్యను ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక ప్రసాద్ దృష్టికి తీసుకెళ్తామని రజాక్ తెలిపారు. ఇందుకు జీఎం సానుకూలంగా స్పందిస్తూ అన్ని పనులను త్వరగా అయ్యే విధంగా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ముక్కపాటి వెంకటేశ్వరరావు, శివకేశవులు, పీఏ మూర్తి, ఐ ఎన్ టి యుసి నాయకులు ఎస్.కె గౌస్, భూటిక రాజేశ్వరరావు, రావి నాగేశ్వరావు, జిదుల రాజేశ్వరరావు, సకినాల సమ్మయ్య, పోచం శ్రీనివాస్ ,మల్లారం కొమరయ్య, రామారావు,చెన్న కేశవరావు, నాగార్జున, విప్లవ రెడ్డి, కాసర్ల సమ్మయ్య, చిలుక రాజయ్య, సిహెచ్ కుమార్ స్వామి, సత్తార్ భాష, సాగర్, కలవల శ్రీనివాస్, మురళి, సీతారామరాజు, కుమార్, రహీం, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలో నూతనంగా నిర్మించతలపెట్టిన శ్రీగోపయ్య సమేత శ్రీ లక్ష్మితిరుపతమ్మ దేవాలయ పనులకుసోమవారం శంకుస్థాపన చేశారు. గురుస్వాములు ఎర్ర శ్రీను, బొజ్జ సైదులు, పొన్నగోని నర్సయ్యల అధ్వర్యంలో అర్చకులు భవానిశంకర్‌శర్మ ప్రత్యేక పూజలు జరిపి అనంతరం గ్రామస్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జలందర్‌రెడ్డి,చనగాని సైదులు, రమేష్, నారాయణరెడ్డి, అనంతుల నాగరాజు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వం తెచ్చిన లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలి



ములకలపల్లి, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త):
బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు పోతుగంటి లక్ష్మణ్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఎస్‌కెఎం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా సోమవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా, సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక కార్మిక విధానాలను వ్యతిరేకించాలని నిరసిస్తూ ఈనెల 5న మండల కేంద్రాల్లో తలపెట్టిన నిరసన కార్యక్రమాల్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పెరిగిన నిత్యావసరాలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, మూడు నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని, విద్యుత్ సంస్కరణ చట్టాన్ని సవరించాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కార్మికులకు, రైతాంగానికి, వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఊకంటి రవికుమార్, నిమ్మల మధు, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ నాయకులు ఎర్రగొర్ల రామారావు, వెంకటేశ్వర్లు, నకిరికంటి నాగేశ్వరావు, ఎస్ వినోద్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## 75మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలు

ములకలపల్లి, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త):



సరస్వతి మాత పుట్టిన రోజు పురస్కరించుకొని స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఆచార్యులు కుంజా జగన్ ఆధ్వర్యంలో దాదాపు 75 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలను ఘనంగా నిర్వహించారు. సురేష్ శర్మ పురోహితులచే ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి అక్షరాభ్యాసాలను చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం విభాగం శైక్షనిక్ ప్రముఖ్ చింతక్రింద కృష్ణమూర్తి, శిశు మందిర్ పాఠశాల అధ్యక్షుడు పద్దం బుజ్జి, ప్రభాకర్‌రావు, గాడి తిరుపతిరెడ్డి, గొడ్ల రాజు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సామ్రాజ్యం, అంగన్‌వాడీ టీచర్‌లు బోడపల్లి భూషమ్మ, పసుపులేటి శివకుమారి, పువ్వాల శ్రీలత, పాఠశాల ఉపాధ్యాయ బృంద సభ్యులు, చిన్నారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు సరికాదు

జూలూరుపాడు, ఫిబ్రవరి 3 - (ప్రభాతవార్త):



మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమ కనబరుస్తున్నారని మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మీ విమర్శించారు, సోమవారం మండల మహాసభ గడల మంగమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల మేరకు మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు పదివేలు ఇవ్వాలని, రాష్ట్రవ్యాప్తంగా 54 వేల మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు 3000 ఇచ్చి శ్రమ దోపిడి చేస్తున్నారని, ఈఎస్ఐ, పిఎఫ్ రిటైర్మెంట్ బెనిఫిట్స్‌లు కల్పించాలని వంట కార్మికులకు యూనిఫాంలో అందించాలని, అన్ని పాఠశాలలకు వంట షెడ్లు నిర్మించి గ్యాస్, మౌళిక వసతులు కల్పించాలని కోరారు. పాల్వంచ మండల కార్యదర్శి ఎండూరు ప్రభావతి , సుజాతనగర్ మండల కార్యదర్శి వహీదా ముదిగొండ లక్ష్మీ, కొరివి ఇందిరా, సత్యవతి, మంగమ్మ సుశీల, సత్యవతి తదితరులు పాల్గొన్నారు

## అవార్డును అందుకున్న కల్యాణ్ సుమిత్రలు



కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 3 - (ప్రభాతవార్త):
యూట్యూబ్‌లో 250 ప్లస్ పాటలు రచించినందుకు దక్షిణ భారత వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ 2025లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చెందిన ప్రముఖ గీత రచయిత్రి కళ్యాణ్ సుమిత్రకు గుర్తింపు లభించింది. తమ అసాధారణ ప్రతిభతో సౌత్ ఇండియన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ 2025 లో స్థానం సంపాదించారు. హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో వీరికి సన్మానం జరిగింది. ఈ పురస్కారాన్ని హైదరాబాద్ అడిషనల్ డీసీపీ రాందాస్ తేజావత్, ప్రముఖ న్యాయమూర్తి బూర్గుల మధుసూదన్, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ, ప్రముఖ సెలబ్రిటీ మేకప్ ఆర్టిస్ట్ డాక్టర్ చిత్తోజీ రాజేష్‌ల చేతుల మీదుగా అందజేశారు.

## మైనారిటీ మంత్రిని నియమించండి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 3 - (ప్రభాతవార్త):
క్యాబినెట్‌లో ముస్లిం వర్గానికి చెందిన వారిని మైనారిటీ మంత్రిగా వెంటనే నియమించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. మైనారిటీ మంత్రి లేని కారణంగా అనేక మైనారిటీ సమస్యలు గత కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయని. తాజాగా విడుదలైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా రాష్ట్రంలో 44,54,012 మంది ముస్లిం మైనారిటీలుండగా రాష్ట్రంలో మైనారిటీ మంత్రి లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మైనార్టీ గురుకులాలు చాలా వరకు ఇరుకు గదులు కిరాయి భవనాలు అసౌకర్యాల మధ్య నడుస్తున్నాయని, నేటివరకు రాష్ట్రంలో మైనారిటీ గురుకుల డిగ్రీ కళాశాలు ఏర్పాటు చేయలేదని, నిరుద్యోగులకు మైనార్టీ స్టడీ సర్కిల్ కూడా లేదని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వక్ఫ్ భూములను సర్వే చేయించడం తో పాటు వక్ఫ్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి మైనారిటీ మంత్రిని నియమించాలని కోరారు. తద్వారా మైనార్టీల సమస్యలు పరిష్కారం అవుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## రెక్కల రామక్క జాతర వాల్ పోస్టర్ ఆవిష్కరణ





ఆళ్లపల్లి ఫిబ్రవరి 03 (ప్రభాతవార్త)
మండల కేంద్రంలో కొమరం వారి విలువెలుపు అయినా శ్రీ రెక్కల రామక్క జాతర వాల్ పోస్టర్లు సోమవారం ఇల్లందు శాసనసభ్యులు కొమరం కనకయ్య గారి సతీమణి లక్ష్మి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు ఒకసారి అంగరంగ వైభవంగా జరుపుకునే జాతరకు గత సంవత్సరాలు కంటే గత పండగల కంటే ఇంకా అద్భుతంగా జరుపుకోవడానికి సిద్ధమైన కొమరం వారి విలవేల్పు అయిన రెక్కల రామక్క జాతర ఫిబ్రవరి 18 వ తారీఖున జరిగే ఈ జాతర మహా అద్భుతంగా ఉంటుందని ఇప్పటికే శ్రీ రెక్కల రామక్క దేవుని గుడి సన్నిధానం అంగరంగ వైభవంతో అలంకార రూపకంగా మారిందని ఈ జాతరకు ప్రజలకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు అవ్వకుండా శ్రీ రెక్కల రామక్క ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి తగు జాగ్రత్తలు తీసుకుంటారని అధిక సంఖ్యలో జాతరకు ప్రజలు తరలిరావాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజి జెడ్పిటీసి కొమరం హనుమంతు కొమరం వెంకన్న, కొమరం సత్యనారాయణ రాంబాబు జగన్ రామ్మూర్తి నరసరావువులు పాల్గొన్నారు





**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## ఏరియా జీఎంకు సమ్మె నోటీసు అందజేత



రుద్రంపూర్, ఫిబ్రవరి 3 - (ప్రభాతవార్త):
సింగరేణి కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో జనరల్ మేనేజర్‌ను కలిసి డిమాండ్ నోటీస్ ఇవ్వడం జరిగింది. సోమవారం జరిగే మీటింగులో కేజీమ్ ఏరియా లో ఉన్న పలు డిమాండ్లను జిఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. జిమ్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఏరియా బ్రాంచి సెక్రటరీ వి మల్లికార్జున రావు, సెంట్రల్ ఆర్గనైజర్ జి. వీరస్వామి, ఏరియా వైస్ ప్రెసిడెంట్ కే.రాములు, ఏరియా జాయింట్ సెక్రెటరీ జై. గట్టయ్య, సత్తుపల్లి ఏరియా బ్రాంచ్ కార్యదర్శి ఎస్. సుధాకర్, ఆఫీస్ బేరర్ శ్రీనివాస్, పివికె ఫిట్ సెక్రెటరీ ఎస్కే ఉమర్‌తో పాటు ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు

## విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల ప్రదర్శన లక్ష్యంగా "బాల్ మేళ"

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 3 - (ప్రభాతవార్త):



జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల ప్రదర్శన లక్ష్యంగా ఫిబ్రవరి నెలలో "బాల్ మేళా" నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో బాల్‌మేళాకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరిస్తూ విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాల పెంపు కోసం జిల్లాలో వినూత్న చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దీనిలో భాగంగానే ప్రయోగాత్మకంగా కొన్ని పాఠశాలల్లో వర్క్ షీట్స్ అమలు చేసి దాని ఫలితాలు విశ్లేషణ తర్వాత జిల్లాలోని అన్ని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను అందించామని, జిల్లాలోని 165 పాఠశాలల్లో ప్రత్యేకంగా రూపొందించిన గ్రంథాలయాలు ఏర్పాటు చేశామని, నూతన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను నియమించామని, వీటన్నిటి ఆధారంగా పిల్లలలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడం ఉపాధ్యాయుల బాధ్యత అని అన్నారు. ప్రతి కాంప్లెక్స్ స్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచిన పాఠశాలలను గుర్తించి వాటిని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల ద్వారా సత్కరించనున్నామని, అదేవిధంగా మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాలలను గుర్తించి జిల్లా స్థాయిలో జరిగే బాల్‌మేళాలో వారిని సత్కరించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వరచారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్ పాల్గొన్నారు.

## వరల్డ్‌కప్ విశ్వ విజేతలకు జేజేలు పలికిన గాంధీపథం

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 3 - (ప్రభాతవార్త):
అండర్ 19 వరల్డ్ కప్ విశ్వ విజేతలకు జిల్లా గాంధీపథం కన్వీనర్ చింతలచెర్వె గెర్షోమ్ ఆధ్వర్యంలో జేజేలు పలికారు., స్థానిక ప్రకాశం స్టేడియంలో తెలంగాణ ముద్దుబిడ్డ అయిన భద్రాచలం వాసి గొంగడి త్రిషకు, ఆమె తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. జిల్లా కీర్తి ప్రతిష్టలను క్రీడాకారిణిగా ప్రపంచ దేశానికి తెలియజేసిన ఘనత త్రిషకు దక్కుతుందన్నారు. ఈ కారన్రక్రమంలో బూసిరెడ్డి శంకర్‌రెడ్డి, ఎర్నెస్ట్,



వినోదిని, అనూష, సూర్యనారాయణ, శంకర్, పుష్పమ్మ, రాధ, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## భారత్ మహిళల క్రికెట్ జట్టు వరల్డ్‌కప్ విజేతగా నిలవడం పట్ల సంబరాలు



మధిరరూరల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: అండర్-19 భారత్ మహిళల క్రికెట్ జట్టు వరల్డ్‌కప్ విజేతగా నిలవడం పట్ల సోమవారం మధిరలోని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో సంబరాలు నిర్వహించారు. మన తెలుగమ్మాయి గొంగడి త్రిష ధనాధన్ బ్యాటింగ్‌తో పరుగులు చేసి విజయాన్ని అలవోకగా అందుకొని ప్రపంచ చాంపియన్‌గా నిలవడం పట్ల యూత్ కాంగ్రెస్ నాయకుడు అద్దంకి రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్‌ను మల్లు నందిని కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన తెలుగు అమ్మాయి అండర్-19లో విశ్వవిజేతగా క్రికెట్ టీం గెలవడానికి తన ఉన్నత నైపుణ్యాన్ని ప్రదర్శించి విజయంలో కీలకపాత్ర పోషించటం పట్ల తెలంగాణ రాష్ట్రం యొక్క కీర్తి ప్రతిష్టలు పెంచిందని పేర్కొన్నారు. అనంతరం గొంగడి త్రిషకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నాయకులు చావా వేణు, రంగా హన్మంతరావు, పాటిబండ్ల సత్యంబాబు, నిడమానూరి వంశీకృష్ణ సంధ్య, కర్నాటిరామారావు, తూమాటి నవీన్‌రెడ్డి, కోనా ధనికుమార్, అయిలూరి సత్యనారాయణరెడ్డి, దుంపా వెంకటేశ్వర్‌రెడ్డి, అనిల్‌కుమార్ నెహ్రూ, కరివేద సుధాకర్, బోయపాటి వెంకటేశ్వరరావు, పారుపల్లి విజయ్‌కుమార్, దారా బాలరాజు, పోచేపల్లి సురేష్, సాలిక సురేష్, వనజ, రూతమ్మ, శ్రీలక్ష్మీ, సత్యం, పాల్గొన్నారు.

## ఇండియన్ పెట్రోల్ బంకు ప్రారంభం



మధిరరూరల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: మధిర మునిసిపాలిటీ పరిధిలోని ఇల్లెందులపాడు గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఇండియన్ పెట్రోల్ బంకును సోమవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధిర ప్రాంతం అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని, ప్రజల సౌకర్యార్థం పెట్రోల్ బంకును ఏర్పాటుచేసిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బంకు నిర్వాహకులు కల్యాణం పుల్లారావు, సామినేని సాంబశివరావు, వెంకటకృష్ణ, రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు మల్లాది వాసు, నవీన్‌రెడ్డి, కర్నాటి రామారావు, బండారు నర్సింహా రావు, యన్నం కోటేశ్వరరావు, కోనా ధనికుమార్, కరివేద రాంబాబు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధిగ్రస్తురాలికి ఆర్థికసాయం

మధిరరూరల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఆత్కూరు గ్రామానికి చెందిన షేక్. చిన్ననాగేంద్రమ్మ కిడ్నీ వ్యాధితో బాధపడుతుంది. చికిత్స చేయించుకునేందుకు ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతుంది. ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన ఆయన నాగేంద్రమ్మ వైద్యఖర్చుల నిమిత్తం రూ.1.20లక్షలు మంజూరు చేశారు. సోమవారం ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు దారా బాలరాజు బాధితురాలు నాగేంద్రమ్మకు ఎల్‌వోసీ మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొల్లెపోగు సత్యానందం, మీనుగు చైతన్య, దూదేకుల హైదర్‌సాహెబ్, పిక్కిలి పుల్లయ్య, పెగళ్లపాటి రామచంద్రరావు, అంకె విజయ్, షేక్. భాస్కర్‌రావు పాల్గొన్నారు.

## పదిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి



మధిరరూరల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: పదోతరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని షెడ్యూల్ కులాల అభివృద్ధిశాఖ డిప్యూటీ డైరెక్టర్ కె.సత్యనారాయణ సూచించారు. సోమవారం షెడ్యూల్ కులాల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో మధిర డివిజన్‌లోని 15బాలబాలికల వసతి గృహాల విద్యార్థులకు పదోతరగతి పునఃశ్చరణ తరగతులను మధిరలోని బాలుర కళాశాల వసతి గృహంలో అనుభవజ్ఞులైన అధ్యాపకులచే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న వసతి సౌకర్యాలను వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మధిర డివిజన్ సహాయ అభివృద్ధిశాఖ అధికారి వెంకటేశ్వర్లు, వసతి గృహాల సంక్షేమ అధికారులు వెంకటేశ్వర్లు, సలీం, ధనలక్ష్మీ, కృష్ణవేణి, దశరథ్, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, శ్రీధర్, మార్తమ్మ, స్వప్న, అంజిబాబు, శరత్‌బాబు, అన్వర్, హసీనా పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు



మధిరరూరల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: వసంత పంచమి వేడుకలను సోమవారం మధిరలోని వనితా వాసవీ, యూత్, గ్రేటర్ క్లబ్‌ల ఆధ్వర్యంలో మధిరలోని చెరుకుమల్లివారి వీధి, దిడుగుపాడు ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలకలు పంపిణీ చేసి అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ మాజీ అధ్యక్షుడు పల్లపోతు వెంకటేశ్వరరావు,



వనితా క్లబ్ ప్రెసిడెంట్ సముద్రాల కల్యాణి, కార్యదర్శి వేముల లక్ష్మీ, ట్రెజరర్ పల్లపోతు సుభద్రకుమారి, యూత్ ప్రెసిడెంట్ వేములపల్లి శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ పల్లపోతు భార్గవ్, సెక్రటరీ దాచేపల్లి హర్షవర్ధన్, గ్రేటర్ అధ్యక్షుడు కోనా శ్రీనివాసరావు, సభ్యుడు కుంచం సతీష్ పాల్గొన్నారు.

అలాగే శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో చైర్మన్



కపిలవాయి జగన్మోహన్‌రావు ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు శ్రీమాన్ శేషాచార్యులు చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం భక్తులు సరస్వతీ దేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. అలాగే భరత్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన వసంత పంచమి వేడుకల్లో విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి, విద్యాలతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## వరమ్మ కుటుంబాన్ని పరామర్శించిన సిపిఎం నాయకులు



బోనకల్. ప్రభాతవార్త, బోనకల్ గ్రామ శివారులో ఈనెల 31వ తేదీన జరిగిన కూలీల ట్రాక్టర్ ప్రమాదంలో మరణించిన బోనకల్ గ్రామానికి చెందిన బోనకల్ ప్రెస్ క్లబ్ కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు మాతృమూర్తి యార్లగడ్డ వరమ్మ మృతి చెందింది. దీంతో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు సీనియర్ నాయకులు పెద్దపోలు కోటేశ్వరరావు నాయకులు పెద్దపోలు రమేష్, చెడే సాయిబాబా ఏసుపోగు బాబు తదితరులు వరమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్రీనివాసరావుని పరామర్శించి సంఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. పరమ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. జరిగిన సంఘటనల పట్ల వారు బాధను, ఆవేదనను వ్యక్తం చేశారు.

## చిన్నబీరవల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆర్థిక సహాయం



బోనకల్. ప్రభాతవార్త, మండల పరిధిలో గల చిన్న బీరవల్లి గ్రామపంచాయతీ నందు పేరబత్తిని నీలమ్మ భర్త దాసు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది అట్టి కుటుంబాన్ని గ్రామ కాంగ్రెస్ కమిటీ ఓదార్పునిస్తూ చంద్ర శ్రీ లక్ష్మీ కిరణ్ మరియు మర్సకట్ల సంజీవరావు వారి ఆర్థిక సహకారంతో ఆర్థిక సహాయం గ్రామ కాంగ్రెస్ కమిటీ ద్వారా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు గతం బాలరాజు, గౌరవ అధ్యక్షుడు చంద్ర వెంకట్రావు, సహాయ కార్యదర్శి బుద్ధ భూపాల్, ఖమ్మంపాటి యోహాన్, సభ్యులు సోమ శాంతయ్య, దిరిశపురపు సత్యనారాయణ, లింగాల అంజి, యూత్ కమిటీ సభ్యులు ముళ్లపాటి అబ్రహం, గుజ్జు సురేష్, పాగి కుమార్, కాంగ్రెస్ కార్యకర్తలు పేరబత్తిని పరంజ్యోతి, కొల్లి ఆనందం, ఖమ్మంపాటి యాకోబ్, పేరబత్తి శీను, పేరభత్తిని ఏసు, పేరబత్తిని భూషణం, ముళ్లపాటి పేతురు, మొదలగు వారు పాల్గొన్నారు

## శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

మేళ్లచెరువు ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా ఏకాదశ మహన్యాసపూర్వక రు ద్రాభిషేకములు, బిళ్వాల ర చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరి గాయి.

# అధ్యక్ష కుర్చీ కోసం రెండువర్గాల తోపులాట

## - కాంగ్రెస్ అంతర్గతపోరే నూతన కమిటీ ఏర్పాటుకు కారణమా..!



*పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 03 :*

మణుగూరు 14టైర్స్ టిప్పర్ వెల్ఫేర్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక ఉద్రిక్తతకు దారితీసింది. అసోసియేషన్ కార్యాలయం ఎదుట సోమవారం రెండోవర్గంగా విడిపోయిన కమిటీ సభ్యులు దుగ్గెంపూడి ఈశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్ సారధ్యంలో కాంగ్రెస్‌నేతలు, లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయంలోకి వెళ్లి అప్పటివరకు కొనసాగుతున్న పాతకమిటీ వారు కొత్తకమిటీ ఏర్పడినందున అధ్యక్ష కుర్చీని ఖాళీచేసి నూతన కమిటీకి అప్పజెప్పాలంటూ ఒకరిపై ఒకరు వాగ్వివాదానికి దిగడంతోపాటు గట్టిగా తోపులాడుకున్నారు. అధ్యక్షస్థానంలో కొనసాగుతున్న ముప్పారపు రామారావును కుర్చీలో నుంచి లేపిన నూతన కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నేతలు కుర్చీ లాక్కునే ప్రయత్నం చేయగా రామారావు మద్దతుదారులు, వారి అనుబంధ లారీ యజమానులు కొత్తకమిటీ చర్యలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంలో మాటామాటా పెరిగి పరిస్థితి యుద్ధవాతావరణానికి చేరుకోవడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఎస్సై రంజిత్‌కుమార్, పోలీస్ సిబ్బంది ఇరువర్గాలను శాంతియుత మార్గంలో చర్చలు జరుపుకొని సమస్య పరిష్కరించుకోవాలని కోరారు. అనంతరం కుర్చీపై ఎవరూ కూర్చోకుండా రెండు కమిటీలు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలోనే ఈవిషయాన్ని తేల్చుకోవాలని నిర్ణయించుకున్నారు. మొత్తంమీద మణుగూరు 14టైర్స్ టిప్పర్ వెల్ఫేర్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీల ఏర్పాటులో మణుగూరులో కాంగ్రెస్‌పార్టీ అంతర్గత కుమ్ములాటపై కొత్తచర్చకు తెరలేపింది. నిన్నమొన్నటి వరకు జైపాయం, జై శ్రీనన్న, జైతుళ్లూరి అన్న నినాదాల్లో తుళ్లూరివర్గంగా ముద్రపడ్డ ముప్పారపు రామారావు కమిటీపై ఉద్దేశ్యపూర్వకంగానే వ్యతిరేకతతో పాయం అనుకూల వర్గాన్ని కమిటీగా ఏర్పాటుచేసినట్లు లారీ యజమానుల్లో చర్చ జరుగుతుంది.




# క్యాన్సర్ పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి

*కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:*

క్యాన్సర్ పట్ల ప్రతి ఒకరు అప్రమత్తంగా ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గొల్లపూడి భానుమతి అన్నారు. సోమవారం పాల్వంచ మండలంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఉమెన్స్ కాలేజ్ లో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సకాలంలో గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకుని, బలమైన సంకల్పంతో, సమర్థమంతమైన వైద్యముతో క్యాన్సర్ వ్యాధి నుండి బయట పడవచ్చు అని అన్నారు. క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రపంచంలో అత్యధిక మరణాలు క్యాన్సర్ వలన వస్తుందని కొత్తగూడెం జనరల్ హాస్పిటల్ డాక్టర్ పృధ్వి, డాక్టర్ తేజశ్రీ,డాక్టర్ సాగరిక అన్నారు. రోగం కంటే భయమే ప్రమాదం అని తెలిపారు. ప్రాథమిక దశలో రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ ను గుర్తించడం, సరైన చికిత్స ద్వారా నయం చేయవచ్చని తెలిపారు. వివిధ రకాల క్యాన్సర్ అయినా రొమ్ము, గర్భాశయం, గొంతు క్యాన్సర్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సరైన ఆహారం తీసుకుంటూ వైద్యుల సలహాలను పాటిస్తే క్యాన్సర్ ను జయించవచ్చు అని పలువురు వ్యక్తులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జనరల్ హాస్పిటల్ డాక్టర్ పృధ్వి వైద్యురాలు డాక్టర్ తేజశ్రీ, డాక్టర్ సాగరిక, న్యాయవాది మెండు రాజమల్లు, కళాశాల ప్రిన్సిపల్ అనురాధ, వైస్ ప్రిన్సిపల్ సంగీత , లెక్చరర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

# సామూహిక అక్షరాభ్యాసం చక్కని కార్యక్రమం

## - జడ్జి భానుమతి

*కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:*



సామూహిక అక్షరాభ్యాసం ఓ చక్కని కార్యక్రమం అని, విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని న్యాయమూర్తి జి. భానుమతి అన్నారు. సోమవారం కొత్తగూడెంలోని 34వ వార్డులో శ్రీ సరస్వతీ శిశు మందిర్ స్కూల్‌లో వసంత పంచమి సందర్భంగా నిర్వహించిన చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జి. భానుమతి, డాక్టర్ భవిత హాజరయ్యారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ... చిన్నారులు చక్కగా చదివి ఉన్నత స్థాయికి రావాలని ఆకాంక్షించారు. విద్య అనేది నేటి రోజుల్లో చాలా కీలకమైనదని, చదువుతోనే ఉన్నత స్థానానికి అధిరోహించగలమని తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది మెండు రాజమల్లు, శ్రీ సరస్వతీ శిశు మందిర్ స్కూల్ ప్రెసిడెంట్ పిల్లి రాజేశ్వరరావు, సెక్రటరీ నాగభూషణ్, పాఠశాల హెచ్. ఎం. స్రవంతి, రజిత పారా లీగల్ వాలంటీర్స్ అమడగాని రాజకుమారి, భాగ్య, ఎస్కే భాను, పాఠశాల టీచర్స్, పేరెంట్స్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ అథ్లెటిక్స్‌లో హెడ్ కానిస్టేబుల్‌కు వెండి, రజత పతకాలు

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:*



కొత్తగూడెంకి చెందిన హెడ్ కానిస్టేబుల్ వీరభద్రం జాతీయ అథ్లెటిక్స్‌లో వెండి, రజత పథకాలను సాధించి జిల్లా పోలీసు శాఖకు వన్నె తెచ్చారు. కేరళ రాష్ట్రం కున్నంకులంలో సోమవారం జరిగిన 1500 మీటర్ల పరుగు పందెంలో మూడవ స్థానంలో నిలిచి రజత పథకం సాధించాడు. ఇటీవల జరిగిన 11వ తెలంగాణ స్టేట్ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2025 పోటీల్లో మూడు మెడల్స్ సాధించి జాతీయ స్థాయిలో జరిగే పోటీకి ఎంపికయ్యారు. హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జనవరి 6న జరిగిన పోటీల్లో 1500 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్, 5 కిలోమీటర్లు, 400 మీటర్ల పరుగు పందెంలో వెండి పథకాలు సాధించారు. ఓపెన్ క్యాటగిరీలో 50 ప్లస్ ఏజ్ గ్రూప్ కు నిర్వహించిన అథ్లెటిక్స్ లో రాష్ట్రవ్యాప్తంగా క్రీడాకారులు పాల్గొనగా వీరభద్రం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అరుదైన ఘనత సాధించారు. భద్రాద్రి కోతగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ప్రోత్సాహంతో జిల్లా పోలీస్ శాఖలో ఆర్ఐ సుధాకర్ ఆధ్వర్యంలో ఎంటి వింగ్ విభాగంలో పని చేస్తున్నారు హెడ్ కానిస్టేబుల్ వీరభద్రం.

# రిటైర్డ్ లెక్చరర్‌కు న్యాయం చేయండి

## - కలెక్టర్‌ను కలిసిన కోటా శివశంకర్

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రం సమీపంలోని చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలో నివాసం ఉంటున్న రిటైర్డ్ తెలుగు లెక్చరర్ అయిన దాస్యం రూత్‌మేరీకి న్యాయం చేయాలని, తనకు చెందిన 400 గజాల స్థలాన్ని ఆక్రమించి అన్యాయంగా అక్రమంగా ఎటువంటి పంచాయతీ అనుమతులు లేకుండా పెద్ద షెడ్డు నిర్మాణం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, యువజన, విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ కోరారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కలెక్టరేట్లో జరిగిన గ్రీవెన్స్ లో కలెక్టర్‌కి వినతి పత్రాలు అందించడం జరిగింది. కలెక్టర్ కోర్టులో కేసు నడుస్తూ ఉండగా అన్యాయంగా అక్రమంగా రాజకీయ పలుకుబడితో అధికారులను తప్పుదోవ పట్టించి సదరు వ్యక్తి తమ తెలుగు లెక్చరర్ ఎస్సీ మహిళ 70 ఏళ్ల వృద్ధ మహిళ దాస్యం రూత్ మేరీ 400 గజాల భూమిని ఆక్రమించి కట్టిన షెడ్డును కూల్చివేయాలని కోరారు. ఈ విషయంపై నేషనల్ ఎస్సీ కమిషన్ లో ఫిర్యాదు కూడా ఉందని, నేషనల్ ఎస్సీ కమిషన్ వారు స్టేట్ ఎస్సీ కమిషన్‌కు నేరుగా ఫిర్యాదును పరిష్కరించాలని కలెక్టర్‌కు, ఎస్పీకి పూర్తి విచారణ నిర్వహించి న్యాయం చేయాలని ఆదేశాలు జారీ చేసిన ప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని ఆయన తప్పుబట్టారు.

# ఎంపిటిసిల వివరాలు వెల్లడించిన ఎంపిడివో

*పినపాక ప్రభాత వార్త, ఫిబ్రవరి 3.*

మండల పరిధిలోని 9 ఎంపిటిసి స్థానాలకు సంబందించిన తుది జాబితా వివరాలను ఎంపిడివో సునీల్ కుమార్ సోమవారం తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయంలో అయన ఎంపిటిసి జాబితాను ప్రదర్శించినట్లుగా తెలియజేశారు. ఫిబ్రవరి 2,3 తేదీలలో దీనికి సంబందించిన అభ్యంతరాలను స్వీకరించి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మండల పరిధిలోని ఎంపీటీసీ స్థానాల తుది జాబితాను ప్రదర్శించామని తెలిపారు. సూపరిడెంట్ శ్రీనివాసరావు,సిబ్బంది బాల కృష్ణ,కొండారెడ్డి, లలిత,సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.



# మండల సేవాలాల్‌సేన నూతన కమిటీ ఎన్నిక

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 03 :*



మణుగూరు మండల సేవాలాల్‌సేన నూతన కమిటీని ఎన్నుకున్నట్లు సోమవారం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సేవాలాల్‌సేన కోకన్వీనర్ బానావత్ హుస్సేన్‌నాయక్ అధ్యక్షతన నూతన కమిటీ ఎన్నిక జరిగిందని, మణుగూరు మండల నూతన అధ్యక్షులుగా గూగులోత్ రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా భూక్యా నాగేశ్వరరావు, గౌరవఅధ్యక్షులుగా గూగులోత్ రమేష్,ఉపాధ్యక్షులుగా ఇస్లావత్ శ్రీనునాయక్, అధికార ప్రతినిధిగా అజ్మీరా రాజేష్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా భూక్యా బాలకృష్ణలను ఎన్నుకున్నట్లు తెలిపారు. మండల నూతన మహిళా అధ్యక్షురాలుగా ఇస్లావత్ ద్వాలీ, మండల మహిళా ప్రధాన కార్యదర్శిగా బానోత్ శాంతి, వైస్‌ప్రెసిడెంట్‌గా గూగులోత్ కవిత, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అజ్మీరా నిర్మలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

# అశ్వాపురం లో ఐఐటీ కోచింగ్ సెంటర్ ప్రారంభం

*అశ్వాపురం,ప్రభాతవార్త, ఫిబ్రవరి 03.*

అశ్వాపురం మండలం లో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నల్లగట్ల సత్య ప్రకాష్ ఆకాంక్షించారు. సోమవారం కందుల కృష్ణార్జునరావు కంప్లెక్స్ వెనుక వైపున తేజస్విని అకాడమీ కోచింగ్ సెంటర్ ను ప్రారంభించారు.ఈ కోచింగ్ సెంటర్ ప్రారంభోత్సవానికి సత్యప్రకాష్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. కోచింగ్ సెంటర్ నిర్వాహకులు తేజస్వి మాట్లాడుతూ ఐఐటీ, సివిల్, నీట్ పరీక్షల లో విద్యార్థులకు గతం లో శిక్షణ ఇచ్చి విద్యార్థులను తీర్చి దిద్దామన్నారు. పూర్తి స్థాయిలో కోచింగ్ ఇవ్వడానికి తేజస్విని అకాడమీ కోచింగ్ సెంటర్ ను ప్రారంభించమన్నారుమండల పరిధిలోని విద్యార్థులు ఈ అవకాశన్ని వినియోగించు కోవాలన్నారు. పుర ప్రముఖులు కందుల కృష్ణార్జునరావు , వెంకటేశ్వర్లు, నక్కనబోయిన పాపారావు, తూము రాఘవులు, మాజీ యం పి టి సి కందుల దుర్గ భవాని తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా అర్జీలను వెంటనే పరిష్కరించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ**



ఖమ్మం, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్, డిఆర్వో ఏ. పద్మజ, డిఆర్డీవో సన్యాసయ్య లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజావాణికి సంబంధించి వచ్చిన ప్రతి అర్జీని పరిశీలన చేసి పెండింగ్ లో లేకుండా వెంటనే పరిష్కరించాలని అన్నారు. రఘునాథపాలెం మండలం చింతగట్టు రెవెన్యూ గ్రామానికి చెందిన కే. ద్రౌపది గ్రామంలో తనకు ఒక ఎకరం 15 గుంటల వ్యవసాయ భూమి ఉందని, ఆ భూమికి రైతు భరోసా డబ్బులు, ఉపాధి హామీ కూలీ డబ్బులు, గ్యాస్ సబ్సిడీ డబ్బులు తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ నందు జమ కాగా, బ్యాంకు వారు ఆ డబ్బులను రుణం క్రింద నిలిపివేయడం జరిగిందని, ఆ డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు రాస్తూ వెంటనే పరిశీలించి సమస్య పరిష్కరించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన సి.హెచ్. మట్టయ్య తనకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్ లో పేరు తప్పుగా నమోదయిందని, దీని వల్ల తనకు ఫించన్ రావడం లేదని, తనకు ఫించన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం చేయూతకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరం విడిఓస్ కాలనీకి చెందిన ఎస్. ప్రసాద్ రెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సిబ్బంది నిర్లక్ష్యం వల్ల తనకు నాలుగో విడతలో రుణమాఫీ కాలేదని, రుణమాఫీ పూర్తి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సహకార అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఏ. అరుణ పాల్గొన్నారు.




# పట్టణాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ**

**ప్రతిరోజు రోడ్లను శుభ్రం చేయడం, చెత్త సేకరణ పక్కాగా జరగాలి**

**ప్రాధాన్యత క్రమంలో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలి**

**సత్తుపల్లి, మధిర, వైరా పట్టణాల మునిసిపాలిటీల పని తీరుపై సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్**



ఖమ్మం, జనవరి 03, ప్రభాత వార్త జిల్లాలోని పట్టణాలను పరిశుభ్రంగా తీర్చి దిద్దాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సత్తుపల్లి, మధిర, వైరా పట్టణాల మున్సిపాలిటీల పని తీరుపై అధికారులతో సమీక్షించారు. మున్సిపాలిటీలలో ఆస్తి పన్నుల వసూలు, చేపట్టిన అభివృద్ధి పనులు, పచ్చదనం, త్రాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, టౌన్ ప్లానింగ్ వంటి పలు విభాగాలపై అదనపు కలెక్టర్ వివరాలను తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణంలో పారిశుధ్య నిర్వహణపై అధిక ప్రాధాన్యత కల్పించాలని, రోడ్లను శుభ్రంగా ఉంచాలని, రోడ్లపై ఎక్కడ చెత్తా చెదారం, ప్లాస్టిక్ ఉండడానికి వీలు లేదని అన్నారు. పట్టణంలోని ప్రతి వార్డుకు చెత్త నిర్వహణ కోసం ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని, అక్కడ అవసరాలకు అనుగుణంగా సిబ్బంది, అవసరమైన వాహనాలు, యంత్రాలు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. పట్టణంలో ప్రతి రోజు చెత్త సేకరణ జరగాలని, చెత్త సేకరణ కోసం కాలనీలను విభజించుకొని, ఎక్కడ ఏ సమయంలో సేకరిస్తామో నిర్దిష్టమైన వివరాలు అందుబాటులో ఉండాలని అన్నారు. రోజు రోడ్లను శుభ్రం చేయాలని, పారిశుధ్య సిబ్బంది పూర్తి స్థాయిలో విధులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, వారి పని తీరును ప్రతి రోజు పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. చెత్త వాహనాలకు జిపిఎస్ ట్రాకర్ ఏర్పాటు చేసి వాటి కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పట్టణాలలో ప్రజల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రజల ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించే విధంగా వ్యవస్థ సిద్ధం చేసుకోవాలని అన్నారు. మున్సిపాలిటీలో ఆస్తి పన్నుల వసూలు సమీక్షించుకొని వంద శాతం పన్ను వసూలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మున్సిపాలిటీలో ఇప్పటివరకు ఎంత పన్ను వసూలు జరిగింది, గత సంవత్సరం కంటే పెరిగిందా తగ్గిందా, పెండింగ్ ఉండటానికి గల కారణాలు, వాటి వసూళ్లకు చేపట్టే చర్యల గురించి చర్చించి అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. మున్సిపాలిటీ లలో చేపట్టిన రోడ్డు విస్తరణ, డ్రైన్ల నిర్మాణం, జంక్షన్ ల అభివృద్ధి వంటి అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. మున్సిపాలిటీలో మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాకు సంబంధించి సరఫరాలో ఉన్న సమస్యలను ముందుగా గుర్తించి రాబోయే వేసవికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో వైరా, సత్తుపల్లి, మధిర మునిసిపల్ కమిషనర్ లు వేణు, సంపత్ కుమార్, నర్సింహా, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మ**

**మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణ**

**ఇంటర్ పరీక్షల కోసం 72 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు**

**ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా రెవెన్యూ అధికారిణి**



ఖమ్మం , ఫిబ్రవరి 03, ప్రభాత వార్త: జిల్లాలో ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మజ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా రెవెన్యూ అధికారిణి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి మాట్లాడుతూ మార్చి 5 నుంచి మార్చి 25 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం12.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 22 వరకు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే 36660 మంది విద్యార్థుల కోసం 72 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అధికారులు జిల్లా రెవెన్యూ అధికారిణి కి తెలిపారు. ఇంటర్ పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగునీరు, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం సకాలంలో హాజరయ్యే విధంగా ఆర్టీసీ బస్సులు నడపాలని అన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారిణి అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, పోస్టల్ శాఖ నుండి ఆర్. నారాయణ, టిజి ఆర్టీసీ నుండి దినేష్ కుమార్, సాంఘీక సంక్షేమ శాఖ ఆర్సీఓ విజయలక్ష్మి, మైనారిటీ శాఖ ఆర్సీఓ వెంకట రామయ్య, విద్యా శాఖ నుండి భానుప్రకాశ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కరెంటు తీగలకు ఇబ్బందిగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగింపు

ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ దగ్గర ఉండి డివిజన్లో కరెంటు తీగలకు ఇబ్బందిగా ఉన్న చెట్ల కొమ్మలను దీనిని సిబ్బంది సహాయంతో కొట్టించడం జరిగినది.. ఈ కార్యక్రమంలో పాషా, బాల, శివరామ్, రాము, గోపాల్, గణేష్, శివ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఇన్స్పెక్టర్ శంకర్, జవాన్ నాగరాజు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ గేమ్స్ విజేతలకు ప్రశంసలు

**విజయం సాధించిన 42 పథకాల క్రీడాకారులు**

**ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు దోహదం**

**జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్ర మూడవ పోలీస్ గేమ్స్ స్పోర్ట్స్ మీట్ 20 25 పథకాల్లో విజయం సాధించిన పోలీస్ క్రీడాకారులు జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రశంసించారు. 42 పథకాలు సాధించిన క్రీడాకారులను సోమవారం ఈ సందర్భంగా అభినందించారు. క్రీడా స్ఫూర్తిలో జాతీయస్థాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్లో పథకాలు సాధించాలని సూచించారు. కరీంనగర్లోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జనవరి 21 నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు జరిగిన క్రీడా పోటీల్లో 29 క్రీడ అంశాలకు సంబంధించి 20 పోలీసుల నుండి సుమారు 200400 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నట్లు వివరించారు, కరీంనగర్ తో పాటు సమీప ప్రాంతాల్లోని 12 వేదికల ద్వారా ఈ క్రీడా పోటీల్లో నిర్వహించడం జరిగిందన్నారు, కబడ్డీ, వాలీబాల్ , అథ్లెటిక్స్ ,హ్యాండ్ బాల్ ,రెజ్లింగ్ ,షటిల్, బ్యాడ్మింటన్, జూడో వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, షటిల్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్, తదితర పోటీలు పథకాలు సాధించడం పట్ల చేశారు, మూడవ స్థానంలో భద్రాద్రి జోన్ నిలిచిందని ఇదే సత్తా ఇదే స్ఫూర్తి ఇదే పట్టుదలతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు, ఏ ఆర్ ఎస్ సి పి కుమార్ స్వామి ఎసిపి నర సయ్య సుశీల్ సింగ్ విజయబాబు పాల్గొన్నారు.




# యంత్ర సామర్థ్యాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి

**- మణుగూరు ఏరియాలో భారీ క్రేన్‌ను ప్రారంభించిన జీఎం దుర్గం రామచందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 03 :*

సింగరేణి సంస్థ నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు మ్యాన్‌పవర్‌తో పాటు యంత్ర సామర్థ్యాన్ని కూడా పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా ఎంఎన్‌జీ ఓసీలో ట్రాక్టర్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీకి చెందిన 40టన్నుల కెపాసిటీగల ఆధునిక టైర్ మౌంటెడ్ రఫ్ టెర్రెయిన్ భారీ క్రేన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ యాజమాన్యం రూ.1.70కోట్ల వ్యయంతో భారీ క్రేన్‌ను కొనుగోలుచేసి మణుగూరు ఏరియా



ఎంఎన్‌జీ ఓసీకి కేటాయించిందన్నారు. ఈ యంత్రం ద్వారా బొగ్గు ఉత్పత్తికి అదనపు శక్తి చేకూరుతుందన్నారు. జాగ్రత్తగా వినియోగించుకోవాలన్నారు. ప్రతిరోజు యంత్ర సామర్థ్యాన్ని పూర్తి పనిగంటలు వినియోగించుకోవాలని, అదేవిధంగా కండిషన్‌లో ఉంచుకోవాలని సూచించారు. ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 127.60లక్షల టన్నులను సాధించేందుకు సమిష్టిగా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ వెంకటరామారావు, ఎంఎన్‌జీ ఓసీ పీవో శ్రీనివాసచారి, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, డీజీఎం(ఫైనాన్స్) ఎం.అనురాధ, ప్రాజెక్టు మేనేజర్ బి.వెంకటేశ్వర్లు, సేఫ్టీ ఆఫీసర్ ఆర్.భాస్కర్‌రావు, అడిషనల్ మేనేజర్ నవీన్, సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్, ఎస్టేట్ ఆఫీసర్ బాబుల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 7న హలోమాదిగ ఛలో హైదరాబాద్

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 03 :*



ఈనెల 7న ఎస్సీ వర్గీకరణ అమలుకై లక్షడప్పులు, వెయ్యి గొంతులు హలోమాదిగ ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కొమ్ము హుస్సేన్ మాదిగ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో హలోమాదిగ ఛలోహైదరాబాద్ లక్షడప్పులు, వెయ్యి గొంతులు ప్రచార పోస్టరును ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ 59 కులాలకు న్యాయం జరగాలన్నారు. ఈ నెల 7న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బోయిళ్ల వెంకటేశ్వర్లు, బోయిళ్ల నర్సింహారావు, చిట్యాల రజిత, చెక్కా రమేష్, సీహెచ్.రాజు, ఎం.బాబన్న, మోదుగు వెంకటేశ్వర్లు, పొడుతూరి కళ్యాణి, మందా కృష్ణ, మోదుగు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## 14టైర్స్‌టిప్పర్ వెల్ఫేర్ లారీ ఓనర్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 03 :*

మణుగూరు 14టైర్స్ టిప్పర్ వెల్ఫేర్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సోమవారం ఏర్పాటైంది. మణుగూరు లారీ ఓనర్స్ అసోసియేషన్ అనుబంధంగా కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 14టైర్స్ లారీ యజమానుల సంఘం గత కొంతకాలంగా విభేదాలతో కొనసాగుతుండగా సోమవారం రెండు వర్గాలుగా చీలిపోయిన లారీ యజమానులు కొత్తకమిటీని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. స్థానికంగా జరిగిన విలేకరుల సమావేశంలో నూతనంగా ఏర్పాడిన కమిటీసభ్యులు గత కమిటీ మూలంగా లారీ యజమానులు ఎదుర్కొన్న సమస్యలను ఏకరువుపెట్టారు. కోల్‌ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్లతో అంతర్గత ఒప్పందాలు చేసుకొని కమిటీనేతలు ఇన్నాళ్లపాటు తమ ఆదాయాలకు గండికొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. నెలకు రూ.15వేల నుంచి రూ.20వేల వరకు రవాణా చార్జీలు నష్టపోయామని, దీనిమూలంగా అనేకమంది లారీ యజమానులు నెలవారీ కిస్తీలు కట్టలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. 14టైర్స్ టిప్పర్ వెల్ఫేర్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవిష్యత్ ప్రయోజనాల కోసం సమస్యలు పరిష్కరించవలసిందిగా అనేకసార్లు కమిటీకి తమ ఆవేదన వ్యక్తం చేసినా అడిగినవారిని బెదిరిస్తూ లోడింగ్ నిలుపుదల చేస్తూ అనేక ఇబ్బందులకు గురిచేశారని వారు ఆరోపించారు. ఈ సమస్యల పరిష్కారం కోసమే మెజార్టీ సభ్యులు కమిటీ నుంచి విడిపోయి నూతన కమిటీ ఏర్పాటు కోసం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లును కలిసినమీదట ఆయన అనుమతితోనే కొత్తకమిటీ ఏర్పాటుచేసుకుంటున్నామన్నారు. ఇకపై పాతకమిటీ పూర్తిగా రద్దవుతుందని, 14టైర్స్ టిప్పర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతనకమిటీగా ఇప్పుడు ఎన్నుకోబడినటువంటి 15మంది కమిటీ సభ్యులు 35మంది శాశ్వత సభ్యులు కొనసాగుతారని కమిటీతరుపున కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు పీర్నాకి నవీన్ తెలిపారు.



## అక్షరాభ్యాస మహోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 03 :*

మణుగూరు మండల కేంద్రంలోని ఆర్టీసీ డిపో ప్రాంగణంలోగల శ్రీకనకదుర్గ ఆలయంలో సోమవారం చదువులతల్లి శ్రీసరస్వతీదేవి పుట్టినరోజు సందర్బంగా చిన్నారులకు అక్షరాభ్యాస మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణ పురోహితులు విస్సావజ్జుల శేషగిరిశర్మ ఈ అక్షరాభ్యాసాన్ని చిన్నారులచే చేయించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**- ఎక్స్‌లెంట్ హైస్కూలులో**

మణుగూరు మండల బాంబే కాలనీలోని ఎక్స్‌లెంట్ హైస్కూలులో సామూహిక అక్షరాభ్యాసాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. వసంతపంచమి వేడుకల్లో భాగంగా పండితుల మంత్రోచ్ఛరణల మధ్య తల్లిదండ్రులు చిన్నారులకు భక్తిశ్రద్ధలతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బానుఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సింగరేణీయుల మెడికల్‌కార్డు పొందుటకు గడువు పెంపు

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 03 :*



సింగరేణి సంస్థలో పనిచేసి వివిధ కారణాలతో ఉద్యోగ విరమణ పొందిన మణుగూరు ఏరియా మాజీ ఉద్యోగులకు, వారి భార్య లకు కార్పోరేట్ స్థాయి వైద్యసేవలు అందించేందుకు సింగరేణి యాజమాన్యం కల్పించిన సీపీఆర్ఎంఎస్‌– ఎన్ఈ మెడికల్‌కార్డు సౌకర్యం కొరకు ధరఖాస్తు చేసుకునేందుకు చివరి అవకాశం కల్పించిందని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. సింగరేణి కార్పోరేట్‌వారు జారీచేసిన సర్క్యులర్ ప్రకారం ఇంతవరకు మెడికల్‌కార్డు పొందని, రిటైర్డ్ అయిన అర్హతకలిగిన ఉద్యోగులు రూ.60వేలు కాంట్రిబూషన్‌తో ఈ పథకంలో చేరవచ్చునన్నారు. ఇప్పటివరకు ఏదైనా కారణాలవలన ధరఖాస్తు చేసుకోని అర్హతగల మాజీ ఉద్యోగులు మెడికల్‌కార్డు పొందుటకు మార్చి 31లోపు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆరోగ్యభద్రత కొరకు మాజీ సింగరేణి ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే మెడికల్‌కార్డు పొందాలని, పూర్తివివరాల కొరకు ఆయా గనులు, డిపార్టుమెంట్ల వద్ద, వెల్ఫేర్ ఆఫీసర్ కార్యాలయం, జీఎం కార్యాలయం పర్సనల్ విభాగంలోని ఏటీబీ సెల్ నందు సంప్రదించాలని తెలిపారు.

# కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండిచెయ్యి

**- ఇద్దరు కేంద్రమంత్రులు రాజీనామా చేయాలి**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 03 :*

కేంద్రప్రభుత్వం సాధారణ బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మొండిచెయ్యి చూపించినందుకు నిరసనగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం మణుగూరు పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దేశసమగ్రాభివృద్ధికి కాకుండా కేవలం రాజకీయప్రయోజనాలకు కేటాయించినట్లుగా ఉందన్నారు. తెలంగాణసహా కాంగ్రెస్‌పార్టీ పాలిత రాష్ట్రాలపై బీజేపీ



చూపిస్తున్న వివక్ష రాజకీయకక్షలు, ఈ బడ్జెట్ కేటాయింపులే నిదర్శనమన్నారు. రాష్ట్రంలో బీజేపీకి 8మంది ఎమ్మెల్యేలు, 8మంది ఎంపీలు ఉన్నారని అయినప్పటికీ తెలంగాణాకు కేంద్రం మొండిచెయ్యి చూపిందని మండిపడ్డారు. ఈ బడ్జెట్ కేటాయింపులు ఢిల్లీ, బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసమే ఉన్నట్లు ఉందన్నారు. తెలంగాణా అంటే బీజేపీ పూర్తి వివక్షతను చూపుతుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రానికి నిధులు తేలేని ఇద్దరు మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డిలు దండగని, తక్షణమే వారు రాజీనామా చేయాలని అన్నారు. ఇప్పటికైనా పునారాలోచన చేసి తెలంగాణ రాష్ట్రానికి న్యాయం చేయాలని పెద్దఎత్తున నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, అశ్వాపురం మండల అధ్యక్షులు ఒరుగంటి భిక్షమయ్య, బూర్గంపాడు మండల అధ్యక్షులు దుర్గంపూడి కృష్ణారెడ్డి, కరకగూడెం మండల అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్, యూత్‌కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, పినపాక నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు నాగమణి, పోలెబోయిన శ్రీవాణి, మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ నాయకులు వి.కృష్ణంరాజు, ఎస్.గట్టయ్య, అన్నిమండలాల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోట్లు కొల్లగొడుతున్న మద్యం మాఫియా..

## ప్రభుత్వ ఆదాయానికి గండి.. ఇల్లందులో పెరుగుతున్న గంజాయి బాధితులు.. రాజధానికి చేరనన్న సిండికేట్ వ్యవహారం..

*ఇల్లందు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:*


రాష్ట్రానికి అధిక ఆదాయం మద్యం వ్యాపారం ద్వారానే వస్తున్నది అనేది ఎంత సత్యమో.. అదే మద్యం వ్యాపారాన్ని కొందరు తమకు అనుకూలంగా మార్చుకొని అక్రమ మార్గంలో కోట్లు కొల్లగొడుతున్నారనేది కూడా అంతే నిజం.. ఇది ఇల్లందులో ప్రస్తుతం జరుగుతున్న మద్యం మాఫియా వ్యవహారం...ప్రభుత్వం విధిస్తున్న అనధికారిక ఆదేశాలు కావచ్చు.. కానీ ఆ లక్ష్యాలను చేరుకోవాలనే ఒత్తిడిలో అధికారులు ఉండొచ్చు గాక.. అయితే ఆ ప్రభుత్వ ఆదేశాలను అధికారులు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు.. మౌఖిక ఆదేశాల మూలంగా టార్గెట్లను పూర్తి చేస్తున్నామని ఉన్నతాధికారులను సైతం తప్పుదోవ పట్టిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ఇచ్చిన మౌఖిక ఆదేశాలు నిజమైతే, వాటిని అమలు చేయదలుచుకుంటే ఎమ్మార్పీ ధరలకే బెల్టు షాపుల్లో విక్రయించవచ్చు కదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు..కేవలం మామూళ్ల కోసం మద్యం వ్యాపారుల సిండికేట్ ను సమర్థిస్తున్నారు.. దగ్గరుండి అక్రమ వ్యాపారాన్ని చేయిస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి..ఇల్లందు పట్టణంలో ఎనిమిది 8 వైన్ షాపులు ఉన్నాయి. అందులో 7 షాపులు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన వ్యక్తులు దక్కించుకున్నారు. ఇక మిగిలిన ఒకే ఒక షాపును పట్టణానికి చెందిన వారికి వచ్చింది. అంతకుముందు ఇల్లందులో సిండికేట్ నడిపిన అనుభవం వారికి ఉంది. అక్రమ మార్గంలో డబ్బులు ఎలా దండుకోవాలో తెలిసినవారు కావడంతో తమకున్న పలుకుబడితో స్థానికేతరులను భయభ్రాంతులకు గురి చేశారు. అనేక ఇబ్బందుల పాలుచేసి వారి షాపులపై లేక కేసులు పెట్టించారు. చివరకు ఆరు కోట్ల 40 లక్షల రూపాయలు ఇచ్చి బలవంతంగా ఏడు షాపులను లాక్కున్నట్లు ఆయా వైన్ షాప్ బాధితులు బహిరంగంగానే చెబుతున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. తన అడుగులకు అడుగులొత్తే పట్టణానికి చెందిన కొంతమంది మాఫియా గాళ్ళతో కలిసి సిండికేట్ గా ఏర్పడ్డారు. వారితోపాటు అధికారుల అండదండలతో పెట్రేగిపోతున్నారు. పట్టణ నడి బొడ్డులో అనధికారికంగా సిండికేట్ కార్యాలయాన్ని తెరిచారు. అక్కడి నుండే తెల్లవారుజాము నుండి ఆటోల ద్వారా ప్రతిరోజు మద్యాన్ని సరఫరా చేస్తున్నారు. వైన్ షాపుల్లో రోజువారి అమ్ముడుపోయే ముఖ్యమైన బ్రాండ్లను బెల్ట్ షాపులకు విక్రయించడం మొదలుపెట్టారు. వాటి స్థానంలో అధిక పర్సంటేజీలు వచ్చే కొత్త



బ్రాండ్లను వైన్ షాపుల్లో సర్దుబాటు చేస్తున్నారు. ప్రజలు నిత్యం తాగే మెన్షన్ హౌస్, బ్లెండర్స్ ప్రైడ్, రాయల్ స్టాగ్, ఇంపీరియల్ బ్లూ, ఎంసి, ఓసి తదితర బ్రాండ్లతో పాటు కింగ్ ఫిషర్ లాంటి బ్రాండెడ్ బీర్లను బెల్ట్ షాపులకు అమ్ముతున్నారు. ఎమ్మార్పీ ధరల కంటే ఒక్కో క్వార్టర్ బాటిల్ పై 25 రూపాయలు అదనంగా వసూలు చేస్తూ బెల్ట్ షాపులకు తరలిస్తున్నారు. బెల్ట్ షాప్ నిర్వాహకులు మరో 20 నుండి 25 రూపాయలు ప్రజల నుండి అదనంగా వసూలు చేస్తున్నారు. అంటే మొత్తంగా ఒక క్వార్టర్ బాటిల్ పై సుమారు 50 రూపాయల పైనే దండుకుంటున్నారు.

### ఏజెన్సీలో ఏరులై పారుతున్న నకిలీ మద్యం?

ఏజెన్సీ ప్రాంతానికి నిత్యం ఆటోలో తరలించే మద్యం సగానికి పైగా కల్తీదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆ మద్యం తాగిన ప్రజలు పలు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన చెందుతున్నారు. ఇక ఒక పైసా కూడా ప్రభుత్వానికి ఆదాయం రాకపోగా భారీగా గండి కొడుతున్నారు. ఈ విషయాలన్నీ ఎక్సైజ్ అధికారులకు తెలిసినప్పటికీ అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం దారుణమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెరుగుతున్న గంజాయి బాధితులు? మద్యం వ్యాపారులు సిండికేట్ గా మారి ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా అమ్ముతున్నారు. దీంతో ఇల్లందు పరిసర ప్రాంతాల్లోని ప్రజలు మద్యానికి అధిక ధరలు చెల్లించలేక గంజాయి, గుడుంబా తాగడానికి మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ కిక్కు వస్తుండడంతో మత్తు పదార్థాల వైపు మల్లుతున్నారు. దీని మూలంగా పలువురు ప్రాణాలు కోల్పోతున్నారని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా 20 నుండి 35 ఏళ్ల యువత బానిసలుగా మారుతూ మరణానికి దగ్గరవుతున్నారు. ఇప్పటికే పట్టణంలో పలు పలువురు యువకులు మృత్యువాత పడగా ఇంకా అనేకమంది తీవ్ర అనారోగ్యానికి గురైనట్లు సమాచారం. ఇలాగే పరిస్థితులు కొనసాగితే రాబోయే తరాలు పూర్తిగా నాశనం అయ్యే ప్రమాదం ఉంది. పోలీసులకు సవాల్ గా మారనున్న పరిస్థితులు..గంజాయి నియంత్రణకు పోలీసులు పగడ్బందీ చర్యలు తీసుకుంటూ అనేకమందిని జైల్లోకి పంపుతున్నారు. అయినా పుట్టగొడుగుల్లా గంజాయి విక్రయాలు పుట్టుకు పుట్టుకొస్తూనే




ఉన్నాయి. అయినా ఎక్సైజ్ అధికారుల తీరు మారకపోవడంతో పోలీసులకు కొత్త తలనొప్పులు వస్తున్నాయి. ఎక్సైజ్ అధికారులతో పాటు సిండికేట్ వ్యాపారుల తీరుతో ఇటు ప్రజలకు, అటు పోలీసులకు కలవరం మొదలైంది. గంజాయికి అలవాటు పడ్డ యువత ఆగడాలు ఇప్పటికే పెరిగిపోయాయి. రానున్న కాలంలో అవి మరింత ఎక్కువై ఎలాంటి సంఘటనలకు దారితీస్తాయోనని పట్టణ ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.


### కేటుగాళ్లకు కోట్లలో ఆదాయం.

.ప్రజలు తమ ఆరోగ్య, మానసిక సమస్యల కారణంగా మద్యం తాగుతుండగా కొందరు రోజువారి కూలీలు, మధ్య తరగతి ప్రజలు నిత్యం మద్యం తీసుకుంటున్నారు. వారి బలహీనతలను ఆసరా చేసుకున్న సిండికేట్ వ్యాపారులు ఇష్టారాజ్యంగా చెలరేగిపోతున్నారు. ఇల్లందు పట్టణం, మండలంలో సుమారు 300కు పైగా బెల్ట్ షాపులు ఉన్నట్లు అంచనా. రోజుకు కనీసం 20వేల క్వార్టర్, బీర్ బాటిల్లు అమ్ముతూ రోజుకు దాదాపు 5 లక్షల పైగా వ్యాపారులు అక్రమంగా దండుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ విధంగా నెలకు దాదాపు కోటిన్నర రూపాయల వరకు ప్రజల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. రాజధానికి చేరునున్న సిండికేట్ వ్యవహారం..ఇల్లందులో సిండికేట్ గా ఏర్పడి అక్రమ మద్యం వ్యాపారం చేస్తున్న వారి ఆగడాలను భరించలేక కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు రాజధాని బాట పట్టనున్నారు. ఇప్పటికే కరపత్రాల పంపిణీ, స్థానిక ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం, సోషల్ మీడియాలో సిండికేట్ దందాపై ప్రచారం నిర్వహించడం చేశారు. హైదరాబాదులోని ఎక్సైజ్ ఉన్నతాధికారులు, ఆ శాఖ మంత్రి, ముఖ్యమంత్రుని కలిసి ఇల్లందులో జరుగుతున్న దోపిడిపై ఫిర్యాదు చేయనున్నారు. ప్రజల జీవితాలతో తెల్లగాటమాడుతున్న మద్యం వ్యాపారుల ఆట కట్టించాలని కృత నిశ్చయంతో ఉన్నారు. ఇప్పటికైనా అధికారుల వైఖరిలో మార్పు వచ్చి అక్రమ దందాకు ముగింపు పలుకుతారో లేదో వేచి చూద్దాం.

## మృతుల చిత్రపటాలకు నివాళులు

*కామేపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:*

మండలంలో మాజీ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ సోమవారం పర్యటించారు.ఇటీవల పొన్నెకల్లులో మృతి చెందిన అనుమంచినేని అనసూర్యమ్మ, గింజల లక్ష్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దారావత్ సంత్ర ను పరామర్శించి ఆరోగ్య పరిస్దితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, మండల నాయకులు తీర్డాల చిదంబరరావు, మల్లెంపాటి శ్రీనివాసరావు, వడియాల కృష్ణరెడ్డి, బోడేపూడి బుజ్జిబాబు, కీసర విష్ణువర్ధన్‌రెడ్డి, బట్టు శంకర్, నాగండ్ల లక్ష్మణ్‌చౌదరి, నునావత్ సూర్య, అజ్మీరా రాజు, మూడ్ శ్రీను,భగవాన్, దారావత్ రాందాస్, దారావత్ సురేష్, దారావత్ ఈసు తదితరులు పాల్గొన్నారు.








## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### కక్షపూరితంగానే బీఆర్ఎస్ నాయకులపై కేసులు..



*.. టేకులపల్లి, ప్రభాతవార్త:*

కక్షపూరితంగానే టిఆర్ఎస్ నాయకులు పిఎసిఎస్ అధ్యక్షులు లక్కినేని సురేందర్ పై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ అన్నారు. టేకులపల్లి మండల కేంద్రంలోని టేకులపల్లి ప్రెస్ క్లబ్లో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.... టేకులపల్లి మండలంలో అధికార పార్టీ నాయకులు మునుపెన్నడూ లేని విధంగా రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అక్రమ కేసులను బనయిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. గ్రామ సభలలో పథకాలు అడిగినందుకు అట్రాసిటీ కేసులు పెట్టి రాజకీయ దురుద్దేశంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని, వీరికి పోలీసులు సహకారం ఎక్కువైందని ఆరోపించారు. టేకులపల్లి మండల పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ బేతంపూడి పిఎసిఎస్ ద్వారా 20 కోట్లు పైగా అత్యధికంగా రైతులకు రుణాలు అందజేశారని అన్నారు. అలాంటి వ్యక్తి రైతుల వద్ద ఎటువంటి కమిషన్లకు ఆశించకుండా న్యాయం చేయాలని చూస్తే దానిని తప్పుదారి పట్టించి కేసులు పెట్టించారని ఆరోపించారు. అవును ఇలాంటి చర్యలు మానుకో పోతే తిరిగి వారు చేసిన విధంగానే మేము చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

### బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వానికి అన్యాయం...



*టేకులపల్లి ,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంనికి బడ్జెట్ కేటాయించడంలో అన్యాయం జరిగిందని దానికి నిరసనగా మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి బోడు రోడ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం ప్రవేశ బడ్జెట్లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం బిజెపి కుట్రకు నిదర్శనం అన్నారు. తెలంగాణ ప్రాంత అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం నిధులను కేటాయించకుండా తెలంగాణ ప్రాంతాన్ని వెనుకపాడు గురి చేయడానికి



కేంద్ర ప్రభుత్వం పన్నాగాలు పన్నుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో మోడీ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్యా దేవానాయక్, నాయకులు ఇస్లావత్ రెడ్యా నాయక్, ఈది గణేష్, పోశాలు, చందర్ సింగ్, మంగిలాల్, బండ్ల రజినీ, బోడ సరిత, నరేష్ (ఖానా ),బండ్ల శ్రీను, ఉండేటీ ప్రసాద్, ఆఫ్రోజ్, లక్కినేని శ్యామ్, రాశమల్ల నర్సయ్య, లక్ష్మయ్య, మచ్చా సుధాకర్, సర్దార్, బానోత్ రవి, నాగేశ్వరావు,, మాడే మధు తదితరులు పాల్గొన్నారు.

# గీతాంజలి స్కూల్‌లో వసంత పంచమి వేడుకలు

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ

*దమ్మపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలో వాసవిక్లబ్, ఆర్యవైశ్య సంఘంల ఆధ్వర్యంలో స్థానిక గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో సోమవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి దేవి విగ్రహానికి ప్రత్యేక పూజా కార్యక్రరమాలు జరిపారు. అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లిఖార్జునరావు, ఆర్యవైశ్య సంఘ



మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగంధర్‌లు మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలన్నారు. ఇక్కడ చదివిన విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నారని మీరు కూడా ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మెడిది వెంకటరత్నం, పసుమర్తి రామభద్రం, దారా ప్రసాద్, మండవల్లి సురేష్, అత్తులూరి పోసి, ప్రదీప్, వినోద్, జగదీష్, సాయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్ లూసి

*కామేపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల పంచాయితీ మాజీ సర్పంచ్ లూసి సోమవారం నూతన వధూవరులను ఆశీర్వదించారు. హైదరాబాద్‌లోని స్వాగత్ గార్డెన్‌లో జరిగిన హరికిషన్, ఆశ్విత వివాహ వేడుకలలో పాల్గొని వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## గోవాలో నిర్మాత ఉరివేసుకొని ఆత్మహత్య....

*.బోనకల్. ప్రభాతవార్త,,*



ఆశలకు హద్దు మీరి కన్నవారి కలలను నిరాశపరిచి డబ్బులను విచ్చలవిడిగా ఖర్చు పెడుతూ విలాస జీవితానికి అలవాటు పడి చివరకు అప్పులు పాలై మనస్థాపన గురై గోవాలో ఆత్మహత్య పాల్పడిన పరిస్థితి సోమవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల తెలిపిన వివరాల ప్రకారం.,, మండలం రాయన్నపేట గ్రామానికి చెందిన సినీ నిర్మాత, ఫిలిం డిస్ట్రిబ్యూటర్ బోడెపూడి కృష్ణ ప్రసాద్ చౌదరి( కేపీ చౌదరి ) (38)బోడెపూడి శేషగిరిరావు విజయ దంపతులకు కృష్ణ ప్రసాద్ చౌదరి తో పాటు ఒక కుమార్తె ఉన్నారు. కృష్ణ ప్రసాద్ చౌదరి బీఈ మెకానికల్ ఇంజనీర్ పూర్తి చేశారు. సోదరి వివాహమై యుఎస్ లో స్థిరపడ్డారు. తండ్రి లాయర్ గా తల్లి పాల్వవంచ ప్రాంతంలో ఉపాధ్యాయురాలుగా పని చేశారు. ప్రాథమిక విద్య నుంచి ఇంటర్మీడియట్ వరకు వారి వద్దనే ఉండి విద్యనభ్యసించాడు. కానీ ఈ క్రమంలో అనేక వివాదాల్లో చిక్కుకున్నాడు. తల్లిదండ్రులు తన కొడుకుని ఉన్నత చదువులు చదివించారు. ఆ తర్వాత మహారాష్ట్రలోని పూణేలోని ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉద్యోగం బాధ్యతలు నిర్వహించాడు. ఆ తర్వాత సినీరంగ మోజుతో హైదరాబాదుకు చేరుకుని సినీ రంగా ప్రముఖులతో పరిచయాలు ఏర్పరచుకున్నరు. 2016 లో కబాలి నిర్మాతగా, సర్దార్ గబ్బర్ సింగ్ , సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాల ఫిలిం డిస్ట్రిబ్యూలను తీసుకున్నాడు. సినిమాల వల్ల ఆర్థికంగా భారీగా నష్టపోయాడు. ఈ నష్టాలను పూడ్చేందుకు తల్లిదండ్రుల ఆస్తిని అమ్మ చూపాడు. అంతేకాకుండా సినీ పరిశ్రమలో సంబంధాలు ఉన్న నటులకు డ్రగ్స్ సరఫరా చేసిన కేసులో పోలీసులకు పట్టుబడ్డాడు. కృష్ణ ప్రసాద్ చౌదరిని జైలుకు పంపించారు. ఈ విషయంపై తల్లిదండ్రులు మనస్థాపన గురయ్యారు. ఇటీవల జైలు నుంచి బెలు పై వచ్చాడు అప్పటినుంచి ఇప్పటివరకు తల్లిదండ్రుల దగ్గర రాకుండా హైదరాబాదులోని ఉండిపోయాడు. తండ్రి మృతి చెందాగా తల్లి విజయ రాయన్నపేట గ్రామంలోనే నివాసం ఉంటుంది. మళ్లీ వ్యాపార లావాదేవీలు కొనసాగించేందుకు గోవా వెళ్లాడు. అయినప్పటికీ ఆర్థిక ఇబ్బందులు మరింతగా బాధించడంతో మనస్థాపన గురై గోవాలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయాన్ని అక్కడ పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు.

## ఆర్థిక సంస్కరణలు అమలు చేసినందుకు కృతజ్ఞతలు

*రుద్రంపూర్, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:*

ప్రపంచంలోనే అత్యంత పెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశాల్లో భారతదేశం నిలిచే ఈ మహత్తర సందర్భంలో ప్రతీ భారతయుతీయుడికి ప్రాముఖ్యత ఉన్న ఆర్థిక సంస్కరణలను అందరికీ ఎంతో ప్రయోజకరమైన నిర్ణయాలను అమలు చేసినందుకు బీఎంఎస్ నేతలు మొగిలిపాక రవి కుమార్, నాగ ప్రసాద్‌లు కృతజ్ఞతలు తెలిపారు. ఇది కార్మికుల పట్ల ప్రధాని మోడీ దృష్టిని, అభిప్రాయాన్ని ప్రతిబింబిస్తుందని, మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తీసుకున్న ఈ వినూత్న నిర్ణయాలపై తమ అనుకూలత తెలియజేస్తూ వారు సింగరేణి కార్మికులు, ఇతర కార్మికుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## చింతలపూడిని పరామర్శించి కొత్వాల

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:*



సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్ ప్రమాదంలో గాయపడ్డారు. పాల్వంచలోని డాక్టర్ బిక్కసాని సుధాకర్ ఆస్పత్రి సుధా నర్సింగ్ హోమ్‌కు చికిత్స నిమిత్తం సోమవారం రాజశేఖర్ పాల్వంచకు వచ్చారు. డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఆయనను పరామర్శించారు. ప్రమాద విషయాలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్‌తో చికిత్స విషయమై కొత్వాల మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ నాయకులు, జిల్లా మున్నూరు కాపు సంఘం నాయకులు కోరుబోయిన నాగేశ్వరరావు, ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ నాయకులు షేక్ సత్తార్ మియా, చింతలపూడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పాల్వంచ పట్టణ కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతివర్ధన్ తల్లి ఉండేటి రాణి అనారోగ్యంతో ఉన్నారు. సోమవారం కరకవాగులోని వారి నివాసంలో ఆమెను కొత్వాల పరామర్శించారు. జబ్బు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, నాయకులు కందుకూరి రాము, పులి సత్యనారాయణ, శివ, అజిత్, ఉండేటి దానయ్య, గుర్రం దేవదాస్, జీవరత్నం, క్రిష్టాఫర్, తేజావత్ రమేష్, మధుకర్, రాజేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణపై బీజేపీకి చిత్తశుద్ధి లేదు

*కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో కేటాయింపులు చూసిన తర్వాత తెలంగాణపై బిజెపికి చిత్తశుద్ధి లేదన్న విషయం అర్థమవుతుందని తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు మహమ్మద్ రియాజ్, కొత్తగూడెం పట్టణ లక్ష్మీ దేవిపల్లి మండల షేక్ చాంద్ పాషా, షేక్ బాషీర్ షేక్ సమీర్ అన్నారు అన్నారు. తెలంగాణలో ఎనిమిది మంది ఎంపీలను ఇస్తే కేంద్ర ప్రభుత్వంలో తెలంగాణ అన్న ఊసే లేదని మహమ్మద్ రియాజ్ గారు మరియు లక్ష్మీదేవి పల్లి మండల నాయకులు వా పోయారు బిజెపి ప్రభుత్వం పదేళ్ల నుంచి ఇప్పటివరకు ప్రవేశపెట్టిన బడ్జెట్లో మైనార్టీల సంక్షేమానికి ఏనాడు ప్రాధాన్యత కల్పించలేద న్నారు బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా మైనార్టీల పట్ల కక్ష సాధింపు చేస్తుందని విమర్శలు చేసిన మహమ్మద్ రియాజ్ మండ ల నాయకులు ఈ బడ్జెట్ లో మైనార్టీల కు కేవలం చాలా తక్కువ బడ్జెట్ కేటాయించారని .ఈ బడ్జెట్ లో ముస్లింలకు కేంద్రం స్పష్టమైన వివక్ష చూపారని. ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు మహమ్మద్ రియాజ్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## భారతీయ ప్రయోజనాల కోసమే కేంద్ర బడ్జెట్

*అశ్వారావుపేట రూరల్-ప్రభాతవార్త*

భారతీయుల ప్రయోజనాలకోసమే కేంద్ర ప్రభుత్వ సాధారణ బడ్జెట్ ఉన్నదని భద్రాద్రికొత్తగూడెం జిల్లా బిజెపి అధ్యక్షులు కెవి రంగాకిరణ్ అన్నారు. అశ్వారావుపేట మండల అధ్యక్షులు బండారు చంద్రశేఖర్ నేతృత్వంలో సోమవారం ఇక్కడ జరిగిన ఓ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. కేంద్ర వార్షిక బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేస్తూ, ప్రధాని మోది చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. దేశ ఆర్థికాభివృద్ధికి ఈ బడ్జెట్ దోహదపడుతుందని, సామాన్య పేద వర్గాలకు రైతులకు ఇందులో పెద్దపీటవేశారని జిల్లా అధ్యక్షులు కొనియాడారు. వ్యక్తిగత ఆదాయప్పున్ను 12లక్షలకు మినహాయింపు మంచి లోచనగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ కన్వీనర్ గుట్టుపూల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జల్లిపల్లి అరవింద్, మద్దాల దేవి, సోలాన పుష్కర్, చిట్టి శ్రవణ్, కలకోటి కృష్ణ, సీమకుర్తి సుబ్బారావు, మాటూరి విజయ్, శ్యాం, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన అచ్యుతాపురం వాసులు



*దమ్మపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:*

తమ కుమారుడి శస్త్రచికిత్సకు ప్రత్యేక శ్రద్ధచూపి సహకరించిన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు అచ్యుతాపురం వాసులు



సోమవారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అశ్వారావుపేట మండలంలోని అచ్యుతాపురం గ్రామానికి చెందిన ఆవుల చెన్నారావు-విజయదుర్గ దంపతుల కుమారుడుకి నాలుగు సంవత్సరాలు కాగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండటంతో వారు ఎమ్మెల్యేను సంప్రదించారు. స్పందించిన ఎమ్మెల్యే వారిని నిమ్స్ వైద్యశాలకు తరలించి అక్కడ వైద్యులతో మాట్లాడి చికిత్స నిమిత్తం అయ్యే ఖర్చు రూ.5లక్షల ఎల్ఓసి మంజూరి చేసి హార్ట్ సర్జరీకి కృషిచేశారు. దీంతో గండుగులపల్లిలో ఎమ్మెల్యేను బాలుడితో కలిసి కలుసుకున్న వారు తమ సంతోషాన్ని వెలిబుచ్చి ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. మా బాబు ప్రాణాలు కాపాడిన జారెను తాము జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మహిళ కాంగ్రెస్ సభ్యులు

*దమ్మపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణను మహిళ కాంగ్రెస్ పార్టీ తరపున సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మండల పరిధిలోని గండుగులపల్లి ఎమ్మెల్యే కార్యాలయంలో జారెను కలుసుకున్న వారు పలు అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పొదిలి జ్యోతి, మండల అధ్యక్షులు బడుగు కృష్ణవేణి, బూరుగుపల్లి పద్మశ్రీ, ముష్టిన శిరీష, జయసుధ, పార్వతి, బ్లాక్ మహిళ అధ్యక్షురాలు సున్నం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అర్హుల దరిచేరని ప్రభుత్వ సంక్షేమ పథకాలు

## ఆత్మీయ భరోసా నిబంధనలు మార్చాలి

*కారేపల్లి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ అర్హుల దరి చేరటం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి వర్తింపచేయాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. కారేపల్లి లోసోమవారం సిపిఎం సింగరేణి మండల కమిటీ సమావేశం బాణోత్ బ్యాన్సిలాల్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అందరికీ ఇచ్చినట్లుగా గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి గతంలో అమలు చేసిన సంక్షేమ



పథకాలు రుణమాఫీ, 500 గ్యాస్ సిలిండర్లు పథకంలలో అర్హులైన వారికి రాలేదని సర్వత్రా విమర్శలు వస్తున్నాయని ,ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు., ప్రస్తుతం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక వివాదాస్పదంగా వుందని తెలిపారు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు పెట్టిన నిభందనలు కారణంగా అర్హులైన వారు నష్టపోతున్నారని, రైతుభరోసా అమలు విషయంలో తేదీల మార్పు, ఇచ్చే సహాయం కుదింపు రాష్ట్ర ప్రభుత్వ చిత్త శుద్ధిని ప్రశ్నించవలసి వస్తున్నదని విమర్శించారు. ఆర్ గ్యారంటీలను సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అమలు చేయాలని లేని యెడల ప్రజలను కదిలించి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశం లో పార్టీ జిల్లాకమిటి సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే నరేంద్ర, డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, మండల కమిటీ సభ్యులు పండగ కొండయ్య, సూరభాక దానమ్మ, ్ర రవి, ఉపేందర్, బి వెంకటేశ్వర్లు, అజ్మీరా, శోభన్, భూక్యా. లక్ష్మణ్, ముండ్ల యాకాంబరం, అన్నారపు కృష్ణ బానోతు కిషన్, దాసరి సైదులు తదితరులు పాల్గొన్నారు

# మండల వ్యాప్తంగా14,470 క్వింటాళ్ల వడ్లు కొనుగోలు

## రైతుల ఖాతాల్లో జమ చేయని వరి కొనుగోళ్ల బోనస్
## మండల వ్యాప్తంగా 217 మంది రైతులు నిరీక్షణ

*కారేపల్లి జనవరి 20 ప్రభాతవార్త*

మండలంలోని పలు కొనుగోలు కేంద్రాల ద్వారా వడ్లు విక్రయించిన రైతులకు సన్న వడ్లకు సంబంధించి అనేకమంది రైతులకు బోనస్ రాకపోవడంతో బాధిత రైతులు నిరీక్షిస్తున్నారు. సింగరేణి మండల వ్యాప్తంగా2 89 మంది రైతులు ధాన్యాన్ని విక్రయించగా ప్రభుత్వం అందజేయాల్సిన సన్న రకం వడ్ల బోనస్ 217 మంది రైతులు ఖాతాల్లో ఇంతవరకు జమ కాలేదు. మండలంలోని నాలుగు కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 14 వేల 470 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేశారు. అయితే కొనుగోలు కేంద్రాల్లో వడ్లు విక్రయించి నెల దాటుతున్న పలు కేంద్రాల్లో రైతులకు బోనస్ పడకపోవడంతో అధికారుల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారు. గత వానాకాలం సీజనలో దొడ్డు ధాన్యానికి మార్కెట్లో ప్రభుత్వ మద్దతు ధర కన్నా క్వింటాకు రూ.మూడు, నాలుగు వందలు మాత్రమే తక్కువ ఉండటంతో ధాన్యం ఆరబెట్టి, తూర్పారపడితే ఆ మాత్రం ఖర్చు వస్తుందిలే, ఇబ్బందులు ఎందుకని చాలామంది రైతులు ప్రైవేటువ్యాపారులకే విక్రయించారు. కొందరు



మాత్రమే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించారు. సన్న ధాన్యానికి ప్రభుత్వం క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించినా కొందరు రైతులు మాత్రమే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించారు. అయితే సన్న ధాన్యం విక్రయించి నెల రోజులు గడిచినా బోనస్ డబ్బులు మాత్రం కొందరికి రాలేదు. బోనస్ డబ్బుల కోసం రైతులు సింగి7వ్వడో, ఐకేపీ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. రైతులు విక్రయించిన ధాన్యానికి మద్దతు ధర ప్రకారం అయిన బిల్లుగాని, బోనస్ గాని ప్రభుత్వం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుంది. మండల పరిధిలోని మాదారం ధాన్యం కొనుగోలు కేంద్రంలో 104 మంది రైతులద్వారా 6278 క్వింటాళ్ల 40 కేజీలు కొనుగోలు చేశారు. అయితే కేవలం ఫిబ్రవరి మూడవ తేదీ వరకు 12 మంది రైతులకు మాత్రమే బోనస్ ఖాతాలో పడ్డది. మిగతా మంది రైతులందరూ ప్రతిరోజు సంబంధిత ఐకెపి సిబ్బంది అధికారులను సంప్రదిస్తూనే ఉన్నారు. ఇదేవిధంగా మండలంలోని విశ్వనాథ పల్లి లో 41మంది రైతుల ద్వారా 2022 ధాన్యాన్ని 41 మంది రైతుల వద్ద నుంచి సేకరించిన ఇప్పటివరకు ఒక్క రైతుకు కూడా బోనస్ పడలేదు. అదేవిధంగా మాణిక్యారం కొనుగోలు కేంద్రం ద్వారా43 రైతుల నుండి 2439 కుంటాల ధాన్యాన్ని సేకరించగా కేవలం నలుగురికి మాత్రమే బోనస్ వచ్చింది. ఇకపోతే కారేపల్లి కొనుగోలు కేంద్రం ద్వారా 96 మంది రైతుల నుండి3603 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయగా కేవలం 56 మంది రైతులకు బోనస్ పడగా మిగతా 40 మంది రైతులు ఎదురుచూస్తున్నారు. అనేకమంది రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించిన ధాన్యానికి బోనస్ పడలేదు. పలువురు రైతులు తమకు బోనస్ డబ్బుల అందక వ్యవసాయ పెట్టుబడులకు అప్పులు తెచ్చామని, వాటికి వడ్డీ పెరుగుతుందని వాపోతున్నారు. ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తామంటేనే ప్రభుత్వానికి ధాన్యం విక్రయించామని, లేనిపక్షంలో ప్రైవేటు వ్యాపారులకు విక్రయించినా, బియ్యం చేసి విక్రయించుకున్నా ఈ పాటికి డబ్బు చేతికి వచ్చి అవసరాలకు ఉపయోగపడేదన్నారు. ఇప్పటికైనా అధికారులు రైతుల ఖాతాల్లో బోనస్ జమ చేసేలా చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

# విద్యార్థులు పార్క్ ఫీల్డ్ విజిట్ వైల్డ్ లైఫ్ అవగాహన

*వైరా,ఫిబ్రవరి03,ప్రభాతవార్త:*

వైరా మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెబ్బవరంలో విద్యనభ్యసించనున్న 198 మంది విద్యార్థిని, విద్యార్థులను, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అందరూ పిఎం పాఠశాల పథకంలో భాగంగా జిల్లా అధికారుల సూచనల మేరకు ఖమ్మంలోని వెలుగుమట్ల అర్బన్ పార్క్ ఫీల్డ్ విజిట్ నిమిత్తం తీసుకురావడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి రవికుమార్, ఫారెస్ట్ అధికారులు విద్యార్థులకు అడవుల పెంపకం వైల్డ్ లైఫ్ మొదలగు విషయాలపై అవగాహన కల్పించారు. అట్లే విద్యార్థులు అర్బన్ పార్క్ నందలి వివిధ రకాల ఔషధ, ఇతర మొక్కల ప్రాధాన్యతను తెలుసుకోవడం జరిగింది. అలాగే ఫారెస్ట్ ఉన్నటువంటి అన్ని రకాల




మొకక్కలు, వాటి జీవన విధానం అడవులను పెంచడం వలన కలిగేటటువంటి లాభాలు ప్రస్తుత అభివృద్ధి చెందుతున్న పరిస్థితులకు అనుగుణంగా అడవులను ఎలా పెంచాలన్న అడవులను ఎలా పరిరక్షించుకోవాలి అని మనిషి యొక్క మనుగడకు ఆక్సిజన్ అవసరమని, దానిని మెరుగుపరచడానికి మొక్కలను పెంచడం ఎంతో ముఖ్యమని విద్యార్థులు నేర్చుకోవడం జరిగింది. అలాగే అడవుల్లో ఉంటేటువంటి జంతు సంపదను కూడా కాపాడుకోవాలని ఎకో బయోలాజికల్ బ్యాలెన్స్ వలన మానవ మనుగడ ఎక్కువ కాలం ఉంటుందని, అందుకు పాటుపడతామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రెబ్బవరం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్రావు, కిరణ్, శ్రీనివాసులు, దొడ్డా వరప్రసాద్, వేదన, సరస్వతి, నర్సింహారావు, పిడి.చంద్రశేఖర్, ఇతర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## వేల గొంతులు లక్షల డప్పుల మాదిగల సాంస్కృతిక మహా ప్రదర్శనను విజయవంతం చేయండి..



*కొణిజర్ల ఫిబ్రవరి 03 ప్రభాత వార్త :*

ఎస్సీల్లో రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకుఫిబ్రవరి 7న హైదరాబాద్ కేంద్రంగా వేల గొంతులు లక్షల డప్పుల మాదిగల మహా ప్రదర్శన విజయవంతం చేయుటలో భాగంగా సోమవారం కొణిజర్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు ముఖ్యఅతిదులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ రవి మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు తురుగంటి అంజయ్య మాదిగలు హాజరై మండల నాయకులతో కలిసి వేల గొంతులు లక్షల డబ్బుల సాంస్కృతిక మహాసభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా, మాదిగలు, ఇతర అణగారిన కులాలు, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మాదిగ జాతి అస్తిత్వాన్ని కాపాడుకునే లక్ష్యంలో భాగంగా మందకృష్ణ మాదిగ పిలుపులో వేల గొంతులు లక్షల డబ్బులు అనే సాంస్కృతిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, ఓ పక్క మానస సోదరులు రిజర్వేషన్లు వ్యతిరేకిస్తుండగా , మిగతా58 అణగారిన వర్గాల ప్రజలు రిజర్వేషన్లను స్వాగతిస్తుండగా కేవలం ఒకే కులం వారు వ్యతిరేకించడం దుర్మార్గమని, వారి కుట్రరాజకీయాలను తిప్పి కొట్టాలని, మరోసారి ప్రపంచం మాదిగల వైపు చూసేలా ప్రతి ఒక్కరు డప్పు చేతపట్టి హైదరాబాదు నడిబొడ్డున జరగబోయే కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో కొనిజర్ల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఇలారపు మురళి మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షుడు చాట్ల భాస్కర్ మాదిగ, ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి గోరపుడి బిక్షం బాబు మాదిగ, ఎంఎస్పి మండల అధికార ప్రతినిధి కొర్ల కంటి రవి మాదిగ, ఇతర మండల నాయకులు, లాలయ్య మాదిగ, బాలమర్తి నరసరావు మాదిగ, సంగెపు నరసరావు మాదిగ, తడికమళ్ళ తిరుపతిరావు మాదిగ, రాజా మాదిగ, బూర సుధాకర్ మాదిగ, బెల్లంకొండ కృష్ణ మాదిగ, బెల్లంకొండ శ్రీనివాస్ మాదిగ, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిజిటల్ క్రాప్ బుకింగ్ విధానాన్ని పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

*వైరా,ఫిబ్రవరి03,ప్రభాతవార్త:*



వైరా మండలం సోమవరం గ్రామం నందు జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య డిజిటల్ క్రాప్ బుకింగ్ విధానాన్ని పరిశీలించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో క్రాప్ బుకింగ్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు. ఈ విధానం వలన రైతులకు పంట నమోదు కార్యక్రమం ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. పంటలు కొనుగోలు చేసేటప్పుడు రైతులకు ఏ విధంగా ఇబ్బంది లేకుండా ఉండేందుకు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. వరి పంటలో నేరుగా వెదజల్లే పద్ధతిని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా సహాయ వ్యవసాయ సంచాలకులు తుమ్మలపల్లి కరుణశ్రీ, ఎంఏవో మయాన్ మంజుఖాన్, ఏఈవోలు, రైతులు కొల్లి శ్రీనివాసరావు, కొల్లి నర్సింహారావు, గొల్లపూడి వెంకటేశ్వర్లు, జవ్వాజి జయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటను సందర్శించిన శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు



*తల్లాడ, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త*

కృషి విజ్ఞాన కేంద్రం వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె. రవికుమార్, ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ వి. చైతన్య, విస్తరణ శాస్త్రవేత్త పిఎస్.ఎం. ఫణిశ్రీ, మండల వ్యవసాయ అధికారి తాజుద్దీన్, వ్యవసాయ విస్తరణ అధికారి హసీనా తదితరులు సోమవారం మండల పరిధిలోని అన్నారుగూడెం, గోపాలపేట గ్రామంలో వరి పంటను సందర్శించి రైతులకు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఈ సందర్భంగా వరిలో ఆకు ముడత, ఆకు ముడత నష్టపరిచే విధానం సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో దుగ్గినేని సత్యనారాయణ, తుళ్ళూరి కృష్ణయ్య, ఆపతి వెంకట రామారావు, ఎల్లంకి వెంకటయ్య, పొన్నం వెంకటయ్య, దొడ్డా సత్యనారాయణ, ఆపతి వెంకట రామారావు, దొడ్డా శ్రీను, చీకటి వెంకటేశ్వర్లు, తుళ్ళూరి గోపాలకృష్ణ, మల్లెల గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో కళ్యాణపు సాంబశివరావు మృతి

*తల్లాడ, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త*



మండల పరిధిలోని వెంగన్నపేటకు చెందిన కళ్యాణపు సాంబశివరావు (55) గుండెపోటుతో మృతిచెందడంతో వెంగన్నపేటలో విషాదం నెలకొంది. ఎంతో సౌమ్యుడిగా పేరున్న సాంబశివరావు తన సోదరుడు కళ్యాణపు శ్రీను ప్రవాస భారతీయుడు కావడంతో పాఠశాల ఫౌండేషన్ పేరుతో జిల్లాలో అనేక పాఠశాలల్లోని పేద విద్యార్థులకు తన మిత్రుడు మాదినేని నరసింహారావుతో కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, బ్యాగ్‌లు, లాప్‌టాప్‌లు బహూకరించారు. మృదుస్వభావిగా ముక్కుసూటిగా ఉండే సాంబశివరావు మరణంతో సహచరులు, మిత్రులు ఆయన మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. సోదరుడు అమెరికాలో ఉండటంతో బుధవారం వెంగన్నపేటలో అంత్యక్రియలు నిర్వహించడం జరుగుతుందని మిత్రులు మాదినేని ప్రభాతవార్తకు వివరించారు.

## సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించండి



*సత్తుపల్లి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*

గుర్తింపు సంఘం అయిన ఏఐటియుసి నాయకులకు సింగరేణి యాజమాన్యం కొత్తగూడెం ఏరియా జియం సాలెం రాజుమధ్య సోమవారంఏరియా విధానపరమయిన సమావేశం జరిగినది. ఈ సమావేశము నందు 10 డిమాండ్లను యాజమాన్యం ముందు పెట్టడం జరిగినది. ఈ సమావేశము నందు మహిళా కార్మికులకు ప్రత్యేక రెస్ట్ రూమ్స్ త్వరితగతిన ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశములో సత్తుపల్లి లోని సింగరేణి కాలనీవాసులకు కమ్యూనిటీ హాలు, కాలనీ నందు జిమ్, స్విమ్మింగ్ పూల్, సూపర్ బజార్ లను నిర్మించుటకు అవసరమైన అన్ని చర్యలను వెంటనే చేపట్టాలని ఆదేశించడం జరిగినది. అలాగే సత్తుపల్లి సి.హెచ్.పి నందు శైలో బంకరు నందు పాడైపోయిన లిఫ్ట్ ను నెల రోజుల లోపే బాగుచేయిస్తామని హామి ఇచ్చి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగినది. ఈ సమావేశం నందు కొత్తగూడెం ఏరియా జియం షాలెంరాజు , పర్సనల్ డిజియం శివకేశవులు , యస్ వో టు జియం కోటిరెడ్డి , మరియు సంబంధిత శాఖా అధికారులు కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం నాయకులు మరియు జియం లెవల్ స్ట్రక్చర్ కమిటీ మెంబర్స్ అయిన ఎఐటియుసి బ్రాంచి కార్యదర్శి యం. మల్లికార్జున్, సత్తుపల్లి బ్రాంచి కార్యదర్శి సముద్రాల సుధాకర్ , అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి జె గట్టయ్య పాల్గొన్నారు.

## తప్పకుండా నులి పురుగుల మాత్రలను మ్రింగించాలి



*తల్లాడ, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త*

జాతీయ నులి పురుగుల దినోత్సవంపై మండల కేంద్రమైన తల్లాడ తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం మండల స్థాయి అధికారులతో టాస్క్‌ఫోర్స్ మీటింగ్ నిర్వహించారు. తహశీల్దార్ ఏ. వనజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఈ నెల 10వ తేదీ నుండి 1 నుంచి 19 సంవత్సరాల వయసుగల పిల్లలందరికి అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలనందు, అంగన్‌వాడీ కేంద్రాలలో నులి పురుగుల మాత్రలను మ్రింగించాలని, విద్యార్థుల తల్లిదండ్రులంతా తమ పిల్లలను ఫిబ్రవరి 10వ తేదీన తప్పకుండా పాఠశాలలకు పంపించి నులి పురుగుల మాత్రలను మింగే విధంగా చూడాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో వైద్యాధికారి డాక్టర్ ఐ. రత్నమనోహర్, మండల అభివృద్ధి అధికారి ఎం. చంద్రమౌళి, ఐసిడిఎస్ ఏసిడిపిఓ, సెర్ప్ ఏపిఎం, ఎంపిడిఓ ఆఫీస్ సూపరెండెంట్ వాణిశ్రీ, సిహెచ్ఓ భాస్కర్, హెల్త్ సూపర్‌వైజర్ పెద్ద పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పులి గుండాలను సందర్శించిన కుర్నవల్లి విద్యార్థులు



*తల్లాడ, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త*

అటవీ శాఖ రేంజ్ పరిధిలోని పర్యాటక ప్రాంతంగా గుర్తింపు పొందిన పులిగుండాల ప్రాజెక్టును మండల పరిధిలోని కుర్నవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సోమవారం సందర్శించారు. ఫీల్డ్ విజిట్‌లో భాగంగా ఏకో టూరిజంగా జిల్లా యంత్రాంగం తీర్చిదిద్దడంతో పాఠశాల హెచ్ఎం జే. ఝాన్సీరాణి ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రత్యేకంగా బస్‌ను ఏర్పాటు చేసుకుని తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ రాజశేఖర్, తల్లాడ ఫారెస్ట్ రేంజర్ ఉమా, పుల్లయ్య, వెంకయ్య, ఖాసీం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడి దృశ్యాలను రేంజర్ ఉమ విద్యార్థులకు వివరించారు.

## అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నిరసన



*తల్లాడ, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త*

పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా తెలంగాణకు శాపంగా ఉందని కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి వినతిపత్రం సమర్పించారు. సోమవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, రాయల రాము, తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం బీహార్‌కు వరాలు కురిపించి తెలంగాణకు తెడ్డు చూపించిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పైడిపల్లి రవి, కటికి కిరణ్, షేక్ జమాల్, వేమిశెట్టి నాగన్న, రాఘవ, మొక్కా బసవయ్య, వెంకట కృష్ణ, శ్రీనివాసరెడ్డి, అమర్లపూడి చింటు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## కందుకూరు పాఠశాలలో 75వ పాఠశాల అవతరణ దినోత్సవం.



*వేంసూర్,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త.*

వేంసూర్ మండలంలోని కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రోజు 75వ పాఠశాల అవతరణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బండి పార్థ సారథిరెడ్డి, బండి రామకృష్ణారెడ్డి, మందపాటి సత్యనారాయణ రెడ్డి గత సంవత్సరం పదవ తరగతి లో 9.7 సాధించిన యామినీశ్రీ అనే విద్యార్థిని కి 10,000 రూపాయల మేఘన 5,000 రూపాయలు, పర్సా నవ్య 7,500 ప్రేమ్ కుమార్ 7,500 రూపాయలు నగదు బహుమతి, అందజేసారు. మరియు గ్రామ పెద్దలు తుమ్మూరు వెంకటరెడ్డి 50,000 ఆర్థిక సహకారంతో పాఠశాల గేటు ఏర్పాటు చేయించారు. పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతున్న పాఠశాల పూర్వ విద్యార్థులు బండి పార్థసారథి రెడ్డి, మరియు బండి రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు మందపాటి సత్యనారాయణ రెడ్డి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొంతు శ్రీనివాసరావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బండి కోమలి, కమిటీ సభ్యులు, పాఠశాల సంక్షేమ కమిటీ చైర్మన్ బండి మురళీధర్ రెడ్డి, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటప్ప రెడ్డి, సంజీవరెడ్డి, గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాయల శేషగిరిరావు విగ్రహ నిర్మాణ పనులకు శంకుస్థాపన



*తల్లాడ, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త*

మండల పరిధిలోని మిట్టపల్లి సెంటర్ నందు తల్లాడ మాజీ ఎంపిపి గంగదేవిపాడు సొసైటీ మాజీ అధ్యక్షులు, ఖమ్మం డిసిఎంఎస్ మాజీ చైర్మన్ స్వర్గీయ రాయల వెంకట శేషగిరి రావు విగ్రహ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని విగ్రహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, నాయకులు దుగ్గిదేవర వెంకటలాల్, గరిడేపల్లి వెంకటేశ్వరరావు, దిరిశాల దాసురావు, కేతినేని చలపతిరావు, నాయుడు శ్రీనివాసరావు, బద్దం కోటిరెడ్డి, వజ్రాల రామిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు ముప్వా మురళి, కృష్ణార్జునరావు, శేఖర్‌బాబు, శివారెడ్డి, వనిగండ్ల అశోక్, ముత్తారెడ్డి, రఘు, పాపులు, నారపోగు జమలయ్య, చల్లా వెంకటేశ్వరరావు, మాగంటి నాగులు, చలపతిరెడ్డి, సంగసాని శ్రీను, పమ్మి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## జాన్ వెస్లీని అభినందించిన కామేపల్లి మండల నాయకులు



**కామేపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:**
సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీని కామేపల్లి మండల సీపీఎం నాయకులు సోమవారం కలసి అభినందించారు.దళిత నాయకుడైన జాన్‌వెస్లీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, మండల నాయకులు బాదావత్ శ్రీనులు మాట్లాడుతూ... రాష్ట్రంలో జాన్ వెస్లీ దళిత,గిరిజన సమస్త ప్రజా సమస్యల పట్ల అవగాహన కలిగిన నాయకుడు అని అన్నారు.తెలంగాణ ఏర్పడ్డ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా మహాజన పాదయాత్ర తమ్మినేనితో కలిసి నిర్వహించిన సామాజిక న్యాయం కోసం పోరాడిన నాయకుడన్నారు.జాన్‌వెస్లీ పాదయాత్రలో పాల్గొని రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకున్ననాయకుడిగా అనేక పోరాటాలు,ఉద్యమాలు నిర్వహించిన నాయకుడన్నారు.ఆయన ఖమ్మం రావడంతో కలిసి వారు అభినందించారు.

## ఆర్థిక సహాయం అందించిన స్నేహితులు



**కామేపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:**
10వ,తరగతి వరకు తమతో కలిసి చదువుకొని అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితులకు ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు.అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన ఐతనబోయిన వీరయ్య, జంపాల వెంకటేశ్వర్లు, దొంతగాని ధనమ్మ స్థానిక కొమ్మినేపల్లి హైస్కూల్‌లో 1985-86విద్యా సంవత్సరంలో 10వ,తరగతి చదివారు.ముగ్గురు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలుసుకున్న తోటి స్నేహితులు తమ వంతు సహాయంగా రూ.38వేలు సేకరించి సోమవారం వారికి అందజేశారు.భవిష్యత్తులో కూడా ఏలాంటి సహకారం కావాలన్నా చేయడానికి సిద్దంగా ఉంటామని హామీ ఇచ్చి వారికి ధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి నాగేశ్వరరావు, అంబడిపూడి వీరయ్య, కటకం శ్రీనివాసరావు, ఎర్రనాగుల వెంకటేశ్వర్లు, పసుమర్తి నాగలక్ష్మి, తుళ్ళూరి మాధవి, షేక్ బాబా, శ్రీరంగం మాధవప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పంటల రక్షణ మార్గాలపై రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ రైతులంతా హాజరుకండి...

**కామేపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:**
అడవి పందుల దాడి, పంటల రక్షణ మార్గాలపై కామేపల్లి రైతు వేదికలో మంగళవారం ఉదయం 10గంటల నుండి 11గంటల వరకు రైతు



నేస్తం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖాధికారి బి.తారాదేవి సోమవారం తెలిపారు.రైతు నేస్తం పాట,వీడియోల ప్రదర్శన, అభ్యుదయ రైతు అనుభవం పంచుకోవడం,మిరప పంటలో పురుగు, వ్యాధి నివారణ చర్యలు, శాస్త్రవేత్తలతో ప్రత్యక్ష సంభాషణ సూచనలు, అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మండల పరిధిలోని రైతులందరూ ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొని ప్రయోజనం పొందాలని ఆమె కోరారు.

## మండలం లో పర్యటించిన కందాళ

**ఖమ్మం రూరల్ ప్రభాత వార్త :**



మండలం లోని గోళ్ళపాడు గ్రామం లో సోమవారం శ్రీ అలివేలు మంగతయారు వెంకటేశ్వరా సమేత, బొడ్రాయి, ద్వాజస్తంబ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం లో పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమము ను ప్రారంభించారు. గ్రామములోని ప్రజల మమేకమై మంచి చెడులను



తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో అయన వెంట బిఆర్ యస్ మండల అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్, మాజీ జడ్పీటీసీ వరప్రసాద్, మండల, నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు

### హెల్త్‌కార్డులు, అక్రిడేషన్ సమస్యలకు త్వరలోనే పరిష్కారం

### తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**కూసుమంచి, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త) :**
అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇళ్లస్థలం మంజూరు చేయించడం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. విజయరామ ఫంక్షన్ హాల్‌లో సోమవారం జరిగిన పాలేరు నియోజకవర్గ మీడియా మిత్రుల సమావేశంలో మంత్రి ముఖ్యఅతిథిగా హాజరైనారు. జర్నలిస్టులు వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను తమ ప్రభుత్వంలో



పరిష్కరించేందుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం జర్నలిస్టుల ఇండ్ల సొసైటీ సమస్య సుప్రీంకోర్టు పరిధిలో ఉందని పేర్కొన్నారు. అయినప్పటికీ న్యాయపరమైన ఇబ్బందులు రాకుండా జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇచ్చే ప్రక్రియ గురించి తాము ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. అతి త్వరలోనే వారి సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా అక్రిడేషన్, హెల్త్ కార్డుల మంజూరు జాప్యం, అమలులో తలెత్తుతున్న లోపాలనడు సవరిస్తామని తెలిపారు. అలాగే మీడియా మిత్రుల విజ్ఞప్తి మేరకు కూసుమంచి కేంద్రంలో మీడియా హౌజ్‌కానీ, ప్రెస్‌క్లబ్ కానీ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇవి కాకుండా ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని జర్నలిస్టులకు సూచించారు. తన పరిధిలో సాధ్యమైన, న్యాయమైన కోరికలన్నీ పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## రేషన్‌బియ్యం సరఫరాలో జాగ్రత్త చర్యలు చేపట్టండి:రాయల



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:**
పేద ప్రజలకు, ప్రభుత్వ పాఠశాలలు, హస్టల్ ్స విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లయ్స్‌శాఖ గిడ్డంగుల సంస్ద ద్వారా అందచేస్తున్న రేషన్ బియ్యం సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని రాష్ట గిడ్డంగులు సంస్ద ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులోని గిడ్డంగులలో ప్రభుత్వ చౌకదుకాణాలకు సరఫరా చేసేందుకు నిల్వ ఉంచిన రేషన్ సన్నబియ్యంను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదు, కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, కాంగ్రేస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, స్దానిక గ్రామ మాజీ సర్పంచ్‌లు వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, మండల కాంగ్రేస్ మహిళా అధ్యక్షురాలు, కొరట్లగూడెం మాజీ ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, రాష్ట యువజన కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, పాలేరు నియోజకవర్గం కాంగ్రేస్ బి బ్లాక్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ, మండల యువజన కాంగ్రేస్ అధ్యక్షుడు యడవల్లి నాగరాజు, మండల కాంగ్రేస్ నాయకులు దోసపాటి చంద్రశేఖర్, బోయిన వేణు, జంగం లక్ష్మీనారాయణ, ఆర్.బాబురెడ్డి, సూరేపల్లి రవి, గుడిబోయిన వెంకటేశ్వర్లు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడి కళాకారిణి శ్రీనిధికి ఘనంగా సన్మానం

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:**



భక్తరామదాసు జయంతి ఉత్సవాలలో భాగంగా నేలకొండపల్లి లోని భక్తరామదాసు ధ్యాన మందిరం ఆవరణలో గల భక్తరామదాసు ఆడిటోరియం నందు కూచిపూడి నృత్య కళాకారిణి గుడిమెట్ల శ్రీనిధి ప్రదర్శించిన రామాయణ శబ్దం కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రేక్షకులను బాగా అలరించింది. చిన్ననాటి నుంచి గుడిమెట్ల శ్రీనిధి కూచిపూడి నృత్యం పట్ల ఆసక్తిని పెంచుకుని మక్కువతో నేర్చుకుంది. నృత్య కళాకారిణి గుడిమెట్ల శ్రీనిధి నృత్య ప్రదర్శన సభికులను విశేషంగా ఆకట్టుకుంది. నృత్య ప్రదర్శన అనంతరం నృత్య కళాకారిణి గుడిమెట్ల శ్రీనిధితో పాటు ఆమె మాతృమూర్తి గుడిమెట్ల సరితలను భక్తరామదాసు సర్వీస్ సొసైటీ వారు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు ఏటుకూరి వెంకటరామారావు, ఉపాధ్యక్షుడు తెలగొర్ల లింగస్వామి, కార్యదర్శి గెల్లా వెంకటరమణగుప్తా, కోశాధికారి దండా రవీంద్రబాబు, సభ్యులు పొన్నగాని శ్రీనివాసరావు, నంచర్ల దేవిప్రసాదు, వల్లంచెట్ల భాస్కరరావు, యలమద్ది లెనిన్, ఖాసిం సాహెబ్, మందడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే, కూచిపూడి నృత్య కళాకారిణి గుడిమెట్ల శ్రీనిధిని భక్తరామదాసు విద్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి, సభ్యులు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవిప్రసాదు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# భారీగా నక్సల్స్ సరఫరా చేసే డంప్ స్వాధీనం

**-నలుగురు మావోయిస్టు కొరియర్‌లు అరెస్టు**

**-అసలు నిందితులను పట్టుకునేందుకు పోలీసుల వ్యూహాలు**

**-మావోయిస్టు కొరియర్‌లను నియంత్రించేందుకు కసరత్తులు**

**-రంగంలోకి దిగిన ప్రత్యేక పోలీసు బృందాలు**

చర్ల, ప్రభాతవార్త :





నక్సలైట్లకు పెద్ద మొత్తంలో ఆయుధాలు, గుళికలు మరియు పేలుడు పదార్థాలను సరఫరా చేసిన 04 మంది నిందితులను సోమవారం ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రం దంతెవాడ జిల్లా బార్సూర్ పోలీసులు అరెస్టు చేశారు. వివరాలలోకి వెళితే .. బస్తర్ రేంజ్‌లోని మిస్టర్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మార్గదర్శకత్వంలో, దంతేవాడ రేంజ్‌లోని డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ పి. సుందర్‌రాజ్, దంతేవాడ పోలీస్ సూపరింటెండెంట్ కమలోచన్ కశ్యప్, గౌరవ్ రాయ్, దంతేవాడ అదనపు పోలీసు సూపరింటెండెంట్ స్మృతిక్ రాజనాల, దంతేవాడ అదనపు పోలీసు సూపరింటెండెంట్ పూజా కుమార్, మరియు అదనపు పోలీసు సూపరింటెండెంట్ ఆర్.కె. బర్మన్, డిజిపి సూచనల మేరకు బర్సూర్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో నక్సల్స్ కార్యకలాపాలను అరికట్టడానికి, నక్సల్స్‌కు అక్రమ ఆయుధాలు, గుళికలు, మందుగుండు సామగ్రి మరియు ఇతర వస్తువులను సరఫరా చేసే అనుమానిత వ్యక్తులపై నిరంతర పర్యవేక్షణ జరుగుతోంది. ఈ విషయంలో, ఒక ఇన్ఫార్మర్ అందించిన సమాచారం ఆధారంగా, బర్సూర్ పోలీసులు దిగ్బంధనను ఏర్పాటు చేసి, బర్సూర్ బజార్ చౌక్ సమీపంలో ఒక అనుమానాస్పద వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతని పేరు గంజెనార్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే ..మదన్ మాండవి తేలింది. నకుల్నార్... నక్సలైట్లకు సరఫరా డంప్‌ను స్వాధీనం చేస్తున్నట్లు నిందితుడు ఒప్పుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. అతని వద్ద గల బ్యాగు నుండి 315 బోర్ రౌండ్ల 30 ముక్కలు, 12 బోర్ రౌండ్ల 20 ముక్కలు మరియు 30 డిటోనేటర్ల ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. ఈ తరుణంలో నిందితుడిపై క్రైమ్ నంబర్02/2025, సెక్షన్లు 10,13(1),13(2),16,18,23,38(1) నమోదు చేశారు. బర్సూర్ పోలీస్ స్టేషన్‌లో ,40. చట్టవిరుద్ధ కార్యకలాపాల (నివారణ) చట్టం 1967, 25 ఆయుధ చట్టం, 4, 5 పేలుడు పదార్థాల చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అసలు నిందితులను కనిపెట్టి అరెస్టు చేయడానికి దంతెవాడ పోలీసు సూపరింటెండెంట్ ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు మరియు బర్సూర్ పోలీస్ స్టేషన్, కువాకొండ మరియు సైబర్ పోలీస్ బృందం తక్షణ చర్యలు తీసుకున్నారు. వివరణాత్మక విచారణలో, నిందితుడు మదన్ మాండవి గత ఐదుఆరు సంవత్సరాలుగా నక్సలైట్లతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నానని మరియు 9 పిస్టల్స్, 315 బోర్, 12 బోర్ కంట్రీమేడ్ పిస్టల్స్ వంటి అక్రమ ఆయుధాలను పెద్ద మొత్తంలో సరఫరా చేస్తున్నానని, ఇతర రాష్ట్రాల నుండి నక్సలైట్లకు మందుగుండు సామగ్రి మరియు పేలుడు పదార్థాలను సరఫరా చేశానని, దానిని కొనుగోలు చేసి, దంతెవాడకు తీసుకువచ్చి, నక్సలైట్లకు ఇచ్చినట్లు అతను అంగీకరించాడని వెల్లడించారు. ఈ కేసులో అనేక మంది నక్సలైట్లతో పాటు ఇతర నిందితుల పేర్లు కూడా బయటపడ్డాయి.



నక్సలైట్లకు ఆయుధాలు మరియు తూటాలు సరఫరా చేయడంలో సహాయం చేసిన ఇంకా చాలా మంది వ్యక్తుల పేర్లను వారు వెల్లడించారు. వారి కోసం వెతకడానికి మరియు నెట్‌వర్క్‌తో సంబంధం ఉన్న ఇతర వ్యక్తులను గుర్తించడానికి మరింత దర్యాప్తు జరుగుతోందని తెలియజేశారు. మొత్తం నెట్‌వర్క్‌ను విచ్ఛిన్నం చేయడానికి పోలీసులు ఇతర సంభావ్య లింకులు మరియు సహచరుల గురించి సమాచారాన్ని సేకరిస్తున్నారు. 26.01.2025న, నిందితులు 1. మదన్ మాండవి మరియు 2. అనుజ్ సింగ్ మరియు 01.02.2025న నిందితులు 3. వినోద్ కశ్యప్ మరియు 4. గోపాల్ కశ్యప్..లను అరెస్టు చేసి, జ్యుడీషియల్ రిమాండ్‌పై ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరిచినట్లు తెలియజేశారు.

## అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ వారి జాతర ప్రారంభం

**-అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించిన భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు దంపతులు**

**-మూడు అలంకరణలతో అమ్మవారికి తొలిరోజు భక్తిశ్రద్ధలతో పూజలు**

**-అన్నదానంలో పాల్గొన్న భక్తజనం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాద్రికొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతర సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ నెల 3వ తేదీ నుంచి 11వ తేదీ వరకు అమ్మవారి 23వ జాతర 9 రోజుల పాటు జరగనున్నాయి. అందుకోసం దేవాలయ కమిటీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. సోమవారం అమ్మవారికి ఉపవాసం చెప్పుటతో జాతర ప్రారంభం అయింది. ఉదయం 11 గంటలకు దుష్టశక్తులు గ్రామంలో ప్రవేశించకుండా గ్రామ పొలిమేరలను డప్పు వాయిద్యాల నడుమ కట్టారు. భక్తులు ఇచ్చిన నూతన పట్టువస్త్రాలు, పూలమాలలతో అలంకరణ, అభిషేకాలు, పుష్పాలంకరణ, కుంకుమ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అనేకమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు దంపతులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే దంపతులను ఆలయ కమిటీ సభ్యులు ఆలయంలోకి ఆహ్వానించారు. జాతర సమయంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యేకు తెలిపారు. సాయంత్రం 4 గంటలకు భక్తులతో మేళతాళాలు డప్పులతో ఊరేగింపుగా వెళ్ళి పుట్టబంగారం తీసుకువచ్చారు. అమ్మవారికి అఖండ దీపారాధన, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా బాబి ఈవెంట్స్ హైద్రాబాద్‌చే సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడు చుక్క గణేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మాజీ దేవాలయ చైర్మన్‌లు, గ్రామపెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల విందుగా రామయ్య నిత్య కళ్యాణం

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:



భద్రాచలం శ్రీ సీతరామ చంద్ర స్వామి వారి దేవస్థానం లో సోమవారం స్వామి వారి నిత్య కళ్యాణం జరిగింది. ఆలయ అర్చకులు ముందుగా ఆలయ తలుపులు తెరిచి స్వామీవారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం ఆరాధన, సేవకాలం, నిత్య బలిహరణ తదితర పూజాది కార్యక్రమాలు యధా విధిగా నిర్వహించారు. అనంతరం బేడా మండపం లో కొలువుతీరిన లక్ష్మణ సమేత శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఉత్సవమూర్తులకి లకు నిత్య కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లోఅధిక సంఖ్య లో దంపతులు పాల్గొని స్వామివారి నిత్య కళ్యాణం జరిపించుకున్నారుతదుపరి మూల విరాట్ లని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కళ్యాణం చేయించుకున్న భక్తులకు వైదిక పెద్దలు శేష వస్త్రాలను కళ్యాణం లడ్డూలను ప్రసాదాలను అందజేశారు.

## భద్రాద్రి రామాలయంలో గోశాలకు విరాళం

: భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో గోశాలకు అంజనాపురం వాస్తవ్యులు కవితా శ్రీహరి దంపతులు 56,425 రూపాయలు గోగ్రాసానికి విరాళము గా ఆలయ సిబ్బందికి అందజేశారు వీరు అంజనాపురం తల్లాడ మండలం ఖమ్మం డిస్ట్రిక్ట్ కి చెందినవారు. వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేసి మూలవిరాట్లను దర్శింప చేసి గోత్రనామాలతో అర్చన చేసారు. తదుపరి స్వామివారి శేష వస్త్రాన్ని లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

# భద్రాద్రి దేవాలయం నిర్మించిన భక్తరామదాసు ధన్యజీవి

**-రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వెల్లడి**

**-రాయల, పువ్వాళ్ళకు ఘనంగా సన్మానం**

**-ఘనంగా ముగిసిన భక్తరామదాసు జయంతి ఉత్సవాలు**

నేలకొండపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:



ఎన్ని కష్టాలు ఎదురైనా ఏమాత్రం అధైర్య పడకుండా భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం నిర్మించి భక్తరామదాసు ధన్యజీవిగా చరిత్రలో నిల్చి పోయారని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వెల్లడించారు. భద్రాచలంలో శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం నిర్మించిన భక్తరామదాసు నేలకొండపల్లి గ్రామంకు చెందిన వారు కావడం మనందరికి గర్వకారణమని ఆయన అన్నారు. భక్తరామదాసు ధ్యాన మందిరం అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ఆయన చెప్పారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం నిర్మాత, పరమ భక్తాగ్రేసరుడు, ప్రముఖ వాగ్గేయకారుడు భక్తరామదాసు (కంచర్ల గోపన్న) జన్మస్థలమైన నేలకొండపల్లి లోని భక్తరామదాసు ధ్యాన మందిరం నందు రాష్ట్రా భాషా సాంస్కృతికశాఖ, భద్రాద్రి సీతారామచంద్రస్వామి దేవాలయం, జిల్లా కలక్టర్, జిల్లా పాలనా యంత్రాంగం, భక్తరామదాసు విద్వత్ కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించిన భక్తరామదాసు 392వ జయంతి ఉత్సవాల వేడుకలు చివరి రోజైన సోమవారం రాత్రి ఘనంగా ముగిసాయి. తొలుత భక్తరామదాసు ధ్యాన మందిరంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు చేసారు. అలాగే, భక్తరామదాసు కాంస్య విగ్రహం వద్ద కూడా ఆయన పూజలు జరిపారు. అనంతరం, భక్తరామదాసు ఆడిటోరియం నందు జరిగిన ముగింపు సభలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదులకు భక్తరామదాసు విద్వత్ కళాపీఠం ఆధ్వర్యంలో శాలువాలు కప్పి మెమెంటోలను అందచేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ వడ్డె వెంకటనారాయణ, భక్తరామదాసు విద్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి, సభు ్యలు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవిప్రసాదు, మన్నె కోటేశ్వరరావు, వాసం లక్ష్మయ్య, భక్తరామదాస ధ్యాన మందిరం అర్చకులు సౌమిత్రిరమేష్, కాంగ్రేస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, స్దానిక గ్రామ మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు, మండల కాంగ్రేస్ మహిళా అధ్యక్షురాలు రేగూరి వాసవి, రాష్ట్ర యువజన కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, మండల యువజన కాంగ్రేస్ అధ్యక్షుడు యడవల్లి నాగరాజు, మండల కాంగ్రేస్ నాయకులు దోసపాటి చంద్రశేఖర్, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్ పాల్గొన్నారు.



## సామాన్యులకు ఉపయోగం లేని, కార్పొరేట్లకు లాభం చేసే కేంద్ర బడ్జెట్

**-సిపిఐ (ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు బండారు శరత్ బాబు**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్యులకు, ఉద్యో గులకు, కార్మికులకు, రైతులకు ఏమాత్రం ఉపయోగం లేదని కేవలం కార్పొరేట్ వర్గాల వారికి మాత్రమే ఉపయోగపడుతుందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బండారు శరత్ బాబు అన్నారు. కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక అంబేద్కర్ సెంటర్లో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్లో ఎటువంటి నిధులు కేటాయించలేదని, తెలంగాణకు నిధులు కేటాయించకుండా మోడీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. బిజెపి పాలిత రాష్ట్రాల పట్ల ఒకరకంగా, ప్రతిపక్ష పార్టీల పాలిత రాష్ట్రాల పట్ల మరొక రకంగా పక్షపాత ధోరణితో వ్యవహరిస్తుందని విమర్శించారు. పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట రామారావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు కోరాడ శ్రీనివాసరావు, కుంజ శ్రీనివాస్, మక్క మాధవరావు, ఎం.వి.యస్ నారాయణ, డి సతీష్ కుమార్, మురళీకృష్ణ, చాట్ల శ్రీను, ముత్యయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారికి పాలాభిషేకం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



బిజెపి భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో బస్ స్టాండ్ సెంటర్ పట్టణ కేంద్రంలో మన ప్రదాని నరేంద్ర మోడీ చిత్రపటానికి సోమవారం పాలాభిషేకం చేశారు. మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో బిజెపి జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ మాట్లాడుతూ.. మన దేశ బడ్జెట్ లో మధ్యతరగతి వ్యాపారస్తులకు, ఉద్యోగస్తులకు రూ.12 లక్షలు వరకూ పన్ను మినహాయింపు చేయటం వలన దేశమంతా ప్రజలు చాలా సంతోషంగా, ఆనందంగా అభినందనలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు.భారతదేశ ప్రథమ పౌరురాలైన మనదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ ని కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుంజాధర్మా, బిజెపి సీనియర్ నాయకులు ములిశెట్టి రాంమోహన్ రావు, కేశవులు ,సుదర్శన్, శ్రీనివాస్, బిజెపి జిల్లా నాయకులు కిరణ్, సత్యనారాయణ,బిజెవైమ్ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, సాయి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా అక్షరాభ్యాసం

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డులో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆవాస విద్యాలయంలో వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం అత్యంత వైభవంగా నిర్వహించారు. మాఘశుద్ధ పంచమి రోజున శ్రీ సరస్వతి మాత పుట్టినరోజు సందర్భంగా 82 మంది చిన్నారులు వారి తల్లిదండ్రులతో అక్షరభ్యాసం చేయించుకున్నారు. అమ్మవారికి అభిషేకము సరస్వతి హోమం ఘనంగా నిర్వహించారు. సుమారుగా 500 మంది పాల్గొన్నారు. చిన్నారుల ప్రదర్శనలు అతిథులను పిల్లల తల్లిదండ్రులు ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ప్రాంత సైక్షనిక ప్రముఖ్ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు, సరస్వతీ విద్యాపీఠం తెలంగాణ సైక్షనిక ప్రముఖ్ వాసవి, హైదరాబాద్ భాస్కర్ రావు, సిటీ కేబుల్ కోదూరు సత్యనారాయణ,ముప్వా తనయంతి, పొట్లాజ్ ఇంజనీరింగ్ కాలేజ్ వరలక్ష్మి చైర్మన్, కమలా రాజశేఖర్, అన్నపూర్ణ, లలిత, రాజ శ్రీనివాస్, ముఖ్యఅతిథిగా రమాదేవి ఎంఈఓ, ఆవుల సుబ్బారావు, ఎం,గీత తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఆలయంలోరథసప్తమి

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో సూర్య వంశానికి చెందిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారికీ రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు భద్రాచలం నందు 04022025 మాఘమాసం లో వచ్చే రథసప్తమి సందర్భంగా ఆలయంలో ఉదయం 3 గంటల నుండి 5 గంటల వరకు సుప్రభాత సేవ, తదనంతరం తిరువారాధన సేవ కాలం, చిత్రకూట మండపంలో5 గంటల నుండి ఆరు గంటల వరకు అలంకారం నిర్వహించబడును. అర్చకులచే ఆదిత్య హృదయం శ్రీరామ స్తుతి ఉపదేశాత్మక పారాయణం నిర్వహించబడుతుంది. అనంతరం సూర్యప్రభ వాహనం పైన స్వామి వారికి తిరు వీధి సేవ నిర్వహిస్తారు. సాయంత్రం దర్బార్ సేవ అనంతరం చంద్రప్రభ వాహనం పైన మరల తిరువీధి సేవ ని నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో వేద అర్చకులు ఆలయ ఉద్యోగ సిబ్బంది పాల్గొంటారు. అని ఆలయ ఈవో రమాదేవి పేర్కొన్నారు.

## జర్నలిస్టు కప్ టోర్నమెంట్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

పినపాక ప్రభాతవార్త



పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం గోపాలరావు పేట గ్రామంలోని క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న జర్నలిస్టు కప్ 2025 క్రికెట్ టోర్నమెంట్ ని నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం కాసేపు బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు.మండల పరిధిలోని అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులతో కలిపి ఈ టోర్నమెంట్ నిర్వహించడం వలన అన్ని శాఖల ఉద్యోగుల మధ్య స్నేహపూర్వక సంబంధాలు నెలకొంటాయని అన్నారు.నిత్యం విధి నిర్వహణలో బిజీగా, ఒత్తిడిలో ఉండే ప్రభుత్వ ఉద్యోగులు క్రీడలలో పాల్గొనడం వలన మానసికంగా ప్రశాంతంగా ఉండవచ్చు అని అన్నారు.ప్రస్తుతం యువత క్రికెట్ క్రీడల పట్ల ఆసక్తి చూపుతూన్నారని అయన అన్నారు. ఆదివారం జరిగిన మహిళల అండర్ 19 వరల్డ్ కప్ ని భారత జట్టు గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మహిళల క్రికెట్ జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు.వరల్డ్ కప్ టోర్నమెంట్ లో అద్భుత ప్రదర్శన కనబరిచి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్,ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ ని సొంతం చేసుకున్న భద్రాచలం కి చెందిన క్రీడాకారిణి గొంగడి త్రిషను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో జన్మించి పట్టుదలతో అంతర్జాతీయ స్థాయిలో జిల్లా పేరును నిలబెట్టడం పట్ల జిల్లా ప్రజల తరపున శుభాకాంక్షలు తెలిపారు.యువత చదువు తో పాటు క్రీడలలో సైతం రాణించడం వలన ఉన్నత స్థాయిని చేరుకోవచ్చునని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం,ప్రెస్ క్లబ్ సభ్యులు బిల్లా నాగేందర్,భూరా శంకర్,కీసర సుధాకర్ రెడ్డి,కట్టా శ్రీనివాస్, సనప భరత్,ముక్కు మహేష్ రెడ్డి,,కొంపెల్లి సంతోష్,దిలీప్,నగేష్, కోటి,జగదీష్,సాయి ప్రకాష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గోపాలరావుపేట గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించినఎమ్మెల్యే

అశ్వాపురం,ప్రభాతవార్త, జనవరి 03.



మండల పరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన చాతర్ల వెంకన్న ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. అట్టి విషయం తెలుసుకొని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం వారి స్వగృహానికి వెళ్లి వెంకన్న పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నెల్లిపాక సొసైటీ అధ్యక్షులు తుక్కాని మధుసూదన్ రెడ్డి, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, నాయకులు గాదె కేశవరెడ్డి,ఓరుగంటి రమేష్,కొండబత్తుల ఉపేంద్ర,యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బిట్స్ లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

భూపాలపల్లి, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త




స్థానిక భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ యందు వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రిన్సిపాల్ ఎన్. రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలను వేదమంత్రాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గౌరవ తల్లిదండ్రులు తమ పిల్లలకు సామూహిక అక్షరాభ్యాస పూజా కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ముందుగా అందరికీ వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ కార్యక్రమానికి విచ్చేసిన గౌరవ తల్లిదండ్రులందరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈరోజు చదువుల తల్లి సరస్వతీ దేవి పుట్టినరోజు అని, ఈరోజు అమ్మవారిని సేవిస్తే ఆమె యొక్క కృపా కటాక్షాలు మన మీద ఎల్లవేళలా ఉంటాయని, నూతనంగా పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఈరోజు అక్షరాభ్యాసం చేయించుకుంటే చాలా శ్రేష్ఠమని అందుకే ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణలో నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున తల్లిదండ్రులు రావడం ఎంతో సంతోషకరమని, వారి యొక్క ఆశీస్సులు ఎల్లవేళలా మా పాఠశాల పిల్లల పైన ఉండాలని తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు మరియు వచ్చే విద్యా సంవత్సరం 10వ తరగతి లోకి అడుగుపెడుతున్న విద్యార్థులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని పూజారి గారి యొక్క ఆశీర్వచనాలు తీసుకున్నారు. అలాగే ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పర్వదినం రోజున వారి తల్లిదండ్రులకు సన్మానం చేసి వారి ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, గౌరవ తల్లిదండ్రులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి శ్రేణుల సంబరాలు జిల్లా అధ్యక్షులు నిశీధర్ రెడ్డికి సన్మానం

రేగొండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :

మండల కేంద్రానికి చెందిన ఏడునుతుల నిషిధర్ రెడ్డి రెండవసారి బిజెపి జిల్లా అధ్యక్షుడు గా నియమితులైన సందర్భంగా బిజెపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నుండి జిల్లా అధ్యక్షులు నిశిధర్ రెడ్డి ఇంటి వరకు ర్యాలీ నిర్వహించి, టపాసులు కాల్చారు. స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులుగా నియమితులైన నిశిధర్ రెడ్డికి శాలువా కప్పి, పూలమాలతో సన్మానించారు. బిజెపి శ్రేణులు రెండవసారి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన నిషధర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నిశీధర్ రెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు, మాజీ మండల అధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్, నాయకులు మోతుకుపల్లి బుచ్చిరెడ్డి, కాంతాల సర్వోత్తమ్ రెడ్డి, సూదాటి వేణు రావు, సురుగురి రాజేందర్ రెడ్డి, అన్నారావు రమణారెడ్డి, సాదు దేవేందర్, సుదర్ బోయిన విష్ణు, బొట్ల సుమన్, కొడగాని రాకేష్, ఎర్రబాటి శివ, తూముల రమేష్, చల్ల విక్రమ్, మేకల సాంబ రెడ్డి, గువ్వ సురేష్, మోటం నరేష్, దయ్యాల కిరణ్, నేరెళ్ల శంకర్ పాల్గొన్నారు.

## గోరికొత్తపల్లిలో మండల పరిషత్ కార్యాలయం ప్రారంభం

**పదవి బాధ్యతల స్వీకరించిన ఎంపీడీవో**

గోరికొత్తపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో తాత్కాలిక భవనంలో అధికారులు మండల పరిషత్ కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించారు. ఎంపీడీవోగా రేగొండ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీ ఓ గా పనిచేస్తున్న రాం ప్రసాద్ పదవి బాధ్యతలు చేపట్టారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో రాంప్రసాద్ ను పంచాయతీ కార్యదర్శులు, కారో బార్లు శాలువాతో సన్మానించారు. రేగొండ ఎంపీడీవో వెంకటేశ్వర్ రావు, పంచాయతీ కార్యదర్శులు, కారో బార్లు తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

**యాభై మూడు బాల కార్మికులకు విముక్తి**

**పోలీస్ ఆపరేషన్ స్మైల్ విజయవంతం**

**జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

పోలీస్ ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడంలో వివిధ శాఖలు కృషి చేశారని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ వెల్లడించారు. ఆపరేషన్ స్మైల్ 11 కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం ఈ మేరకు కమిషనరేట్ నుండి ప్రకటన విడుదల చేశారు, ఈ ఏడాది జనవరి 1 నుంచి 31 వరకు నిర్వహించిన కార్యక్రమంలో ఖమ్మం పోలీస్ కమిషనర్ పరిధిలో 53 మంది బాలబాలికలను గుర్తించి విముక్తి కలిగించామని తెలిపారు. వారిలో బాలురు 44 మంది బాలికలు 04 కలిపి మొత్తం 53 మందిని గుర్తించినట్లు పేర్కొన్నారు, ఇందులో తెలంగాణ రాష్ట్రానికి చెందిన 37 మంది ఇతర రాష్ట్రాల చెందిన ప్రధాన మంది ఉన్నట్లు వివరించారు, ఈ మేరకు 02 కేసు నమోదు కాగా ,44 మంది బాల కార్మికుల్ని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని, మరో సున్నా 9 మందిని రెస్ట్ హోమ్ కు తరలించామని వివరించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యత యుతంగా,కృషి చేయాలి అన్నారు, బాలల హక్కులను బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్ ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామన్నారు ,ఎవరైనా బాలలను పనుల్లో పెట్టుకున్న ఎక్కడైనా పనిచేసిన తప్పిపోయిన బాలల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు ,బాల కార్మికులకు పెట్టుకున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని ,పోలీస్ శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ సక్సెస్ చేయడంలో సహకరించిన వివిధ శాఖల అధికారులను సిబ్బంది ని కమిషనర్ అభినందించారు.

## ప్రజావాణిలో వచ్చినటువంటి దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలి

కార్పొరేషన్, ప్రభాతవార్త



మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఖమ్మం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అభిషేక్ అగస్త్య మున్సిపల్ అధికారులతో కలిసి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా డివిజన్లో లో చెత్త చదరం వేసి ఆపరిశుభ్రంగా పిచ్చి మొక్కలు పెరిగి ఉన్నటువంటి ఖాళీ ప్రదేశాలను శుభ్రం చేయించాలని ఆ ప్రదేశం వారు వచ్చి అర్జీ ఇవ్వగా అట్టి ప్రదేశాన్ని పరిశీలించి శుభ్రపరిచారా చర్యలు చేపట్టాలని సానిటరీ సూపర్వైజర్ సాంబయ్య ను కమిషనర్ ఆదేశించడం జరిగింది. రెవెన్యూ సంబంధించిన కంప్లైంట్ రాగా అవి అక్కడే పరిష్కారం అయ్యేలా ఆ కంప్లైంట్స్ ఉండగా రెండు తక్షణమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆర్వో గారికి చెప్పగా అక్కడే వాటికి పరిష్కారం చూపడం జరిగింది . టౌన్ ప్లానింగ్ ఇంజనీరింగ్. కంప్లైంట్స్ రాగా వాటిని ఫీల్డ్ విజిట్ చేసి పరిష్కారం చూడాలని ఈఈ, ఏసీపీకి చెప్పడం జరిగింది.

## ప్రజావాణి వినతులు త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

ఫిబ్రవరి 3, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :

ప్రజావాణి లో స్వీకరించిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిఆర్ఓ విజయలక్ష్మి వరంగల్ , నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి లు,డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, హౌసింగ్ పీడీ గణపతి లతో కలసి ప్రజ ల నుండి పాలన్ సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో మొత్తం దరఖాస్తులు (103) రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని సంబంధి త అధికారులను ఆదేశించారు.అందులో భూ సంబంధిత సమస్యల పై 34, కలెక్టరేట్ 16, డిఆర్డిఓ 4, జిడబ్ల్యూఎంసి 7, పోలీసు శాఖ7,ధరఖాస్తులు, వివిధ శాఖలకు సంబంధించిన సమస్యల పై న దరఖాస్తులు స్వీకరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పరిష్కరించలేని దరఖాస్తులను ఆయా దరకాస్తుదారునికి స్పష్టంగా తెలియపరచాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. దరఖాస్తులు పెండింగ్లో ఉన్న దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. సీఎం ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధి త జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## తొమ్మిదిమంది ప్రొఫెషనరీ సబ్ ఇన్స్పెక్టర్‌లకు పోస్టింగ్

**జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఉత్తర్వులు**

క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలోని తొమ్మిది మందికి సోమవారం జిల్లా పోలీస్ కమిషనర్ వివిధ పోలీస్ స్టేషన్లను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు, ఐదు నెలల పాటు సివిల్ శిక్షణలో భాగంగా ప్రొఫెషనరీ పూర్తయిన సబ్ ఇన్స్పెక్టర్లు ఇటీవల ఎస్ఐలుగా శిక్షణ పూర్తి చేసుకొని కమీషనరేట్కు కేటాయించారు ఈ సందర్భంగా వారికి శాఖా పరమైన బాధ్యతలు అప్పగిస్తూ విధులు సక్రమంగా నిర్వహించాలని ఆకాంక్షించారు పోలీస్ స్టేషన్లో కేటాయించిన వారిలో బాధావత్ హరికృష్ణ (ఖమ్మం రూరల్) (తేజశ్వర్ రెడ్డి రఘునాథపాలెం) (గడ్డం అశోక్ కుమార్ సత్తుపల్లి) (రామకృష్ణ పొడిలి ఖమ్మం వన్ టౌన్) (వెంపతి పవన్ వైరా) (కొండా సురేష్ ఖమ్మం త్రీటౌన్) (బానోతు వెంకటేష్ తల్లాడ) (వానంపల్లి రమేష్, ఖమ్మం టూ టౌన్) (సైని నావిత ఖానాపూర్ హవేలీ) పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించాలని ఆదేశిస్తూ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వులోపేర్కొన్నారు.

## మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు దోహదం చేస్తాయి..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:

పోలీసు ఉద్యోగం శారీరక శ్రమతో పాటు మానసిక ఒత్తిడితో కూడుకుందని దానిని అధిగమించేందుకు క్రీడలు దోహదం చేస్తాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. అనునిత్యం పోలీసు విధులలో నిరంతరం పనిలో నిమగ్నమైన జిల్లా పోలీసులకు ఆటవిడుపుగా జిల్లా పోలీసు వార్షిక క్రీడలు నిర్వహించడంతో పాటు, జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జిల్లాలోని వివిధ శాఖలకు, యువతకు క్రికెట్ పోటీలను ఎస్పి కిరణ్ ఖరే, జిల్లా అటవీ శాఖ అధికారి ఎం . నవీన్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ , సింగరేణి జీఎం పాల్గొని పోలీసు క్రీడలను ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ మైదానంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ రత్నం ఆధ్వర్యంలో 4 బృందాలు పరేడ్ ను నిర్వహించి ముఖ్య అతిథులకు గౌరవ వందనాన్ని అందజేశారు. స్పోర్ట్స్ ప్రారంభమైనట్లు తెలియజేస్తున్నటువంటి శాంతి కపోతాలను, బెలూన్లను గాలిలోకి వదిలి, జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు, పోలీసు క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ.. క్రీడల ద్వారా ఐకమత్యం, టీమ్స్ స్పిరిట్, క్రమశిక్షణ అలవడుతాయని, ఇలాంటి క్రీడా పోటీల్లో పాల్గొనడం వివిధ శాఖలు, ఉద్యోగుల మధ్య సఖ్యత పెరిగి, విధులలో కలిసిమెలిసి పనిచేస్తూ ఉండడం జరుగుతుందని తెలిపారు. క్రీడలలో గెలుపోటములు సహజమని, ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో పోటీలలో ఆడాలని కోరారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా క్రీడల నిర్వహణ జరుగుతుందని ఎస్పి తెలిపారు. మరో మూడు రోజులు ఈ క్రీడలు కొనసాగుతాయని అన్నారు. అనంతరం నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. పోలీసు శాఖ క్రీడలు నిర్వహించడం సంతోషమని,

ప్రతి ఒక్కరూ క్రీడలను ఆడుతూ మానసిక శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. ఇలాంటి క్రీడా పోటీలలోనే ప్రతి ఒక్కరి ప్రతిభ కనబడుతుందని తెలియజేశారు. అనంతరం వాలీబాల్, క్రికెట్, క్రీడలను ఎస్పి, డిఎఫ్ ఓ , సబ్ కలెక్టర్, సింగరేణి జియం, అదనపు ఎస్పీలు ఆడి క్రీడాకారులను ప్రోత్సహించి ఉత్సాహపరిచారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, ఏఆర్ ఏఆర్ అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్, భూపాలపల్లి, చిట్యాల, మాహదేవ్ పూర్, సిఐలు నరేష్ కుమార్, మల్లేష్ రామచంద్రరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, రత్నం, కిరణ్, శ్రీకాంత్ జిల్లా పరిధిలోని ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, వివిధ శాఖల క్రీడాకారులు పాల్గొన్నారు.